జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 14 సంచిక 320 విశాఖపట్నం | గురువారం 05 ఆగష్టు 2021 | 8 పేజీలు | వెల : 5.00


# విద్యార్థుల నిష్పత్తికి తగినట్లుగా టీచర్లు: జగన్



అమరావతి,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: స్కూళ్లలో విద్యార్థుల నిష్పత్తికి తగినట్లుగా టీచర్లను ఉంచాలని, టీచర్ల అనుభవం, బోధనలో వారికున్న నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. సీఎం వైఎస్ జగన్ తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో విద్యాశాఖపై బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కూళ్ల వర్గీకరణకు తగినట్టుగా టీచర్లను పెట్టాలని, విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా టీచర్లను ఉంచాలని అధికారులను ఆదేశించారు. టీచర్లకున్న అనుభవాన్ని, బోధనలో వారికున్న నైపుణ్యాన్ని వినియోగించుకోవాలని అధికారులకు సూచించారు. ఈనెల 16న పశ్చిమగోదావరి జిల్లాలో విద్యా కానుక ప్రారంభం కానుందని తెలిపారు. విద్యార్థుల సంఖ్యకు తగినట్టుగా టీచర్లను ఉంచడంపై తయారుచేసిన ప్రతిపాదనలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

నూతన విద్యావిధానం స్కూళ్లను 6 రకాలుగా వర్గీకరణ

శాటిలైట్ స్కూల్స్ (పీపీ-1, పీపీ-2)

ఫౌండేషన్ స్కూల్స్ (పీపీ-1, పీపీ-2. 1, 2)

ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్ ( పీపీ-1 నుంచి 5వ వరగతి వరకూ)

ప్రీ హైస్కూల్స్ ( 3 నుంచి 7లేదా 8వ తరగతి వరకూ)

హైస్కూల్స్ (3 నుంచి 10వ తరగతి వరకూ)

హైస్కూల్ ప్లస్ (3వ తరగతి నుంచి 12వ తరగతి వరకూ)

వర్గీకరించామని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. పీపీ-1 నుంచి 12వ తరగతి వరకూ వర్గీకరణ వల్ల సుమారుగా ఇప్పుడున్న స్కూల్స్ 44వేల నుంచి సుమారు 58వేల స్కూల్స్ అవుతాయని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.

**తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా బోధించాలి**

3వ తరగతి నుంచి నిపుణులైన టీచర్ల ద్వారా విద్యాబోధన జరగాలని తెలిపారు. ప్రపంచస్థాయి పోటీకి తగినట్లుగా విద్యార్థులు తయారవుతారని చెప్పారు. ఇంగ్లిష్ మీడియంలో బోధన అందుతుందని, తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్‌గా బోధించాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. నూతన విద్యా విధానం, నాడు-నేడు కోసం రూ.16 వేలకోట్ల ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

నూతన విద్యా విధానంపై అందరిలోనూ అవగాహన తేవాలని, నూతన విద్యా విధానం ఉద్దేశాలను వివరంగా తెలియజేయాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు. కలెక్టర్లు, జేసీలు, డీఈవోలు, పీడీలకు అవగాహన కల్పించాలన్నారు. అమ్మఒడి, ఇంగ్లిష్ మీడియం, నాడు-నేడు వల్ల క్షేత్రస్థాయిలో గణనీయమైన ఫలితాలు వస్తున్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జగన్ దంపతులు

విజయవాడ,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌తో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ ముగిసింది. సీఎం జగన్ గవర్నర్ బిశ్వభూషణ్‌తో ఈ సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయిన సంగతి తెలిసిందే. అంతకుముందు సీఎం జగన్ దంపతులు గవర్నర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం గవర్నర్ బిశ్వభూషణ్ పుట్టినరోజు.. కోవిడ్ కారణంగా ఆయన పుట్టినరోజు వేడుకలకు దూరంగా ఉన్న విషయం విధితమే.

## ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన లోవ్లినా బోర్గోహైన్‌ని అభినందించిన గవర్నర్



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి ఆగస్టు 04: ఒలింపిక్స్ లో కాంస్య పతకం సాధించిన బాక్సర్ లోవ్లినా బోర్గోహైన్ ను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వ భూషణ్ హరిచందన్ అభినందించారు. ఎంతో కష్టపడి, పట్టుదలతో, కృతనిశ్చయంతో లోవ్లినా ఒలింపిక్స్ లో కాంస్య పతకాన్ని సాధించటం అభినందనీయమన్నారు. లోవ్లినా తన అత్యుత్తమ ప్రదర్శనతో దేశం గర్వపడేలా చేసారని, టోక్యో ఒలింపిక్స్ గేమ్స్‌లో బాక్సింగ్ విభాగంలో ఆమె సాధించిన కాంస్య పతకం దేశ యువతకు స్ఫూర్తి దాయకంగా నిలుస్తుందని గవర్నర్ ప్రస్తుతించారు. ఈ మేరకు రాజ్ భవన్ నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

## విశాఖ మన్యం ప్రజలకు తప్పని డోలి కష్టాలు




విశాఖ,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఏజెన్సీలో ఆదివాసీలకు డోలి మోత కష్టాలు తప్పడంలేదు. తోకపాడు గ్రామంలో కూసంగి చంద్రమ్మకు పురిటినొప్పులు వచ్చాయి. రోడ్డుమార్గం లేక కొండలు, వాగులు దాటి డోలిపై ఆమెను కుటుంబసభ్యులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మోసుకొచ్చారు. చంద్రమ్మ నరకయాతన అనుభవించాల్సి పరిస్థితి ఏర్పడింది. తోకపాడు నుంచి కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించేందుకు ఎటువంటి మార్గం లేదు. కేవలం కాలిబాట మాత్రమే ఉంది. దీంతో పురిటి నొప్పులతో బాధపడుతున్న గిరిజన గర్భిణీ డోలిపై మోసుకుంటూ కొండ మార్గంలో ప్రయాణించి, తోకపాడు వాగు అతి కష్టంపై దాటించి కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చారు. వైద్యులు అక్కడ నుంచి అంబులెన్స్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించారు. శివారు గిరిజన గ్రామాలకు ఇప్పటికైనా ప్రభుత్వం రహదారులు నిర్మించి, గిరిజనులు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చాలని ప్రాంత ఆదివాసుల విజ్ఞప్తి చేస్తున్నారు.

### ప్రకాశం బ్యారేజీకి భారీగా వరద..

## 70 గేట్లు ఎత్తివేత



విజయవాడఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం బ్యారేజీకిలోకి భారీగా వరద వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 70 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఇన్‌ఫ్లో 62,189 క్యూసెక్కులు కాగా, ఔట్‌ఫ్లో 52,500 క్యూసెక్కులుగా కొనసాగుతుంది. బ్యారేజీ నుంచి 11,920 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు. బ్యారేజీ నుంచి 9వేల క్యూసెక్కుల నీటిని కాలువలకు విడుదల చేశారు. నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికను జారీ చేశారు.



## మాజీ మంత్రి దేవినేని ఉమకు బెయిల్


అమరావతి,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత దేవినేని ఉమామహేశ్వరరావుకు బెయిల్ వచ్చింది. హత్యాయత్నం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు పలు సెక్షన్ల కింద దేవినేనిపై కేసులు పెట్టి అరెస్ట్ అయిన విషయం విదితమే. ఈ కేసులో బుధవారం ఉదయం ఉమకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. కాగా.. దేవినేని ఉమపై జి.కొండూరు పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి సుమారు వారం రోజుల పాటు ఆయన్ను జైల్లోనే ఉంచారు. కొండూరులో అక్రమ మైనింగ్ బహిర్గతం చేసే సమయంలో దేవినేనిపై వైసీపీ నేతలు దాడికి పాల్పడ్డారని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం దృష్టికి ఉమ తరపు న్యాయవాది తెలిపారు.

## నిర్మల సీతారామన్‌తో మంత్రి బుగ్గన భేటీ



ఢిల్లీ: ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌తో ఏపీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి భేటీ అయ్యారు. మద్యం ఆదాయంపై అప్పు చేయడంపై వివరణ ఇచ్చినట్లు సమాచారం. రాష్ట్ర అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు, తద్వారా అప్పులు చేయడం.. రాజ్యాంగ విరుద్ధమని ఇటీవల కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. బుగ్గన వెంట వైసీపీ ఎంపీలు, ఏపీ సీఎస్ ఆదిత్యనాథ్‌దాస్, ఆర్థికశాఖ అధికారులు ఉన్నారు. ఏపీ ప్రభుత్వ వివరణపై నిర్మలా సీతారామన్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నిబంధనల మేరకే అప్పులు తెచ్చుకోవాలని సూచించినట్లు సమాచారం.

## కృష్ణా జలాల వివాదంపై సీజేఐ కీలక నిర్ణయం



న్యూఢిల్లీ,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణా జలాల వివాద అంశంపై సుప్రీంకోర్టు బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా... న్యాయపరంగా సమస్య పరిష్కారం కోరుకుంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున హాజరైన న్యాయవాది, భారత ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణకు తెలిపారు. ఈ క్రమంలో సీజేఐ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించాలని కేంద్రం కోరగా.. చీఫ్ జస్టిస్ రమణ అందుకు నిరాకరించారు. కేసును వేరే ధర్మాసనానికి బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వైఖరిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఏపీకి దక్కాల్సిన న్యాయమైన వాటాకు తెలంగాణ గండి కొడుతోందని సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.

## రాయలసీమలో కృష్ణా బోర్డు బృందం పర్యటన



ఢిల్లీ,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:గురువారం రాయలసీమలో యథాతథంగా కృష్ణా బోర్డు బృందం పర్యటించనుంది. ఏపీ ప్రభుత్వ పిటిషన్‌పై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ విచారణ జరిపింది. రాయలసీమ ఎత్తిపోతల పథకం తనిఖీలలో తెలంగాణ అధికారి ఉండకూడదని ఏపీ ప్రభుత్వం పిటిషన్ పేర్కొంది. సీడబ్లూసీలో పనిచేస్తున్న దేవేందర్‌రావును తనిఖీ బృందంలో చేర్చడంపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఏపీ అభ్యంతరాన్ని ఎన్జీటీ పరిగణనలోకి తీసుకుంది. తెలుగు వ్యక్తులు లేకుండా తనిఖీలకు వెళ్లాలని కృష్ణాబోర్డుకు ఎన్జీటీ ఆదేశించింది. ఈనెల 9న నివేదిక అందజేయాలని కృష్ణాబోర్డును ఎన్జీటీ ఆదేశించింది.




ఆహ్వానము

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)

ఆశయాల మీద చర్చ

తేది : 08-08-2021 ఆదివారం

మ|| 2గం||ల నుండి 5గం||ల వరకు

వేదిక

పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి భవన్

ఇంద్రపాలెం కాకినాడ

ముఖ్య అతిథి

శ్రీ డా|| కె. శివ భాగ్యారావు బహుజన్ (IRS-VRS)

National Covenor, PARS

అతిథి

శ్రీ డా|| గూడూరు సీతామహాలక్ష్మి బహుజన్

CWC Member, A.P. Incharge - PARS

ఆహ్వానించువారు

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

కాకినాడ పార్లమెంటరీ కమిటి

ఆత్మగౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి...కదలిరండి.

ambedkarrajaneethimovement@gmail.com

## రైల్వే సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాలు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ గజానన్ మాల్యా కోవిడ్ వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, భద్రత, సరుకు లోడిరగ్, రైళ్ల నిర్వహణలో సమయపాలన మొదలగు అంశాలపై సికింద్రాబాద్‌లోని రైల్ నిలయం నుండి నేడు అనగా 03 ఆగస్టు 2021 తేదీన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆరు డివిజన్లు అయిన విజయవాడ, గుంతకల్, గుంటూరు, సికింద్రాబాద్, హైదరాబాద్ మరియు నాందేడ్ డివిజినల్‌ ్రటల్వే మేనేజర్లు (డీఆర్ఎమ్‌లు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశంలో పాల్గొన్నారు. జోన్ పరిధిలో కోవిడ్ వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై జనరల్ మేనేజర్ సమీక్షించారు. రైల్వే సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు వ్యాక్సిన్ సజావుగా అందేలా రైల్వే పరిసరాలలో ప్రత్యేక వ్యాక్సిన్ శిబిరాలను నిర్వహించాలని ఆయన అన్నారు. రైల్వే పరిసరాలలో ప్రత్యేకించి డోర్ టు డోర్ కార్యక్రమం ద్వారా రైల్వే సిబ్బందికి వేగవంతంగా వ్యాక్సినేషన్ చేపడుతున్న అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు. రైల్వే ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలతో పాటు ఆక్సిజన్ సరఫరా, పడకల లభ్యత, అవసరమైన మందులు ఏర్పాటు చేయడం, పీపీఈ కిట్లు మరియు మాస్కులు మొదలగు వాటి లభ్యతపై సమీక్షించారు. విధులలో తగు ముందు జాగ్రత్తలు తీసుకుంటూ మరియు కోవిడ్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని ఆయన అధికారులకు మరియు సిబ్బందికి సూచించారు. రైల్వే ఆసుపత్రులలో అవసరం మేరకు మౌలిక సదుపాయాల కల్పన మరియు అదనపు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జోన్‌లో రైళ్ల నిర్వహణ భద్రతపై శ్రీ గజానన్ మాల్యా సవివరంగా సమీక్షించారు. భద్రతకు సంబంధించి సిబ్బందిలో మరింత అవగాహన కల్పించి, వారు రైళ్ల నిర్వహణలో భద్రతతో కూడిన ఉత్తమ పనితీరు ప్రదర్శించడానికై క్రమంగా భద్రతా తనిఖీలు నిర్వహించాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు. దీంతో అవాంఛనీయ ఘటనల నివారణకు మరియు వారి యొక్క స్వీయ రక్షణకై సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని ఆయన అన్నారు. మరింత జాగృతతో ఉండడానికి మరియు ఎలాంటి విపత్కర పరిస్థితుల్కెనా ఎదుర్కోవడానికి సిబ్బంది సిద్ధంగా ఉండేలా ప్రధాన కార్యాలయాలు మరియు డివిజన్ల స్థాయిలలో క్షేత్రస్థాయిలో క్రమంగా తనిఖీలు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులను గమనిస్తే సంబంధిత సిబ్బందిని క్రమంగా అనుసరిస్తూ సరైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్టేషన్ యార్డులు మరియు సైడిరగ్స్ వద్ద కచ్చితంగా మార్గదర్శకాలను పాటించాలని మరియు అన్ని భద్రతా చర్యలు చేపట్టాలని ఆయన తెలియజేశారు. జనరల్ మేనేజర్ జోన్‌లో సరుకు రవాణా లోడిరగ్‌పై సవివరంగా సమీక్షించారు. సరుకు రవాణా అభివృద్ధికి ఉత్తమ పనితీరును కనబరుస్తున్న అధికారులను మరియు సిబ్బందిని ఆయన అభినందించారు. సరుకు రవాణాలో మరింత అభివృద్ధికి నూతన మార్గాలను అన్వేషించాలని ఆయన అన్నారు. నూతనంగా నిర్మించిన రైలు మార్గాలలో వేగం పెంపుపై జనరల్ మేనేజర్ సమీక్షించారు. అవసరాలను బట్టి హెచ్చరిక ఆదేశాలను తొలగించి రైళ్ల నిర్వహణలో వేగవంతానికి మరియు రద్దీ నివారణకు కృషి చేయాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఆ సామాజిక వర్గంలో చర్చోపచర్చలు..?

విజయవాడ, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: కులాలను రాజకీయాల్లోకి తీసుకువచ్చాక ఆ సామాజికవర్గాలు ఎంతవరకూ బాగుపడ్డాయో తెలియదు కానీ వాటిని ఆసరాగా చేసుకుని రాజకీయ పార్టీలు మాత్రం సులువుగా అందలాలను ఎక్కేస్తూ వస్తున్నాయి. బలంగా ఉన్న కులాలను రెచ్చగొట్టడం ద్వారా తమ పబ్బం గడుపుకుంటున్నాయి. నిజం చెప్పాలంటే ప్రతీ కులంలోనూ పేదలు ఉన్నారు. అంతే కాదు వారిని ఏ ప్రభుత్వాలు కూడా అసలు ఆదుకోవడంలేదు. దేశానికి స్వాతంత్రం లభించి ఏడున్నర దశాబ్దాలు దాటుతున్నా కూడా దళితులు బాగుపడ్డారా అంటే జవాబు ఉండదు. మరి మిగిలిన కులాల సంగతి కూడా అంతే.ఈ మాటలు అన్నది ఎవరో కాదు, రాజకీయంగా తలపండిన నేత, మాజీ మంత్రి గోరంట్ల బుచ్చయ్య చౌదరి. ఎనభయ్యేళ్ళకు చేరువ అవుతున్న ఆయన గెలుస్తున్నది కాపులు బలంగా ఉన్న చోట. మరి అన్ని కులాలు ఓటేస్తే గెలిచిన ఆయన ఈ మాటలు అనవచ్చా. అంటే రాజకీయమే ఆయన నోట ఈ మాట అనిపిస్తోంది. కమ్మలను వైసీపీ సర్కర్ లక్ష్యంగా చేసుకుని సర్వనాశనం చేస్తోంది అని గోరంట్ల ఆక్రోశం వెలిబుచ్చుతున్నారు. ఇదిలా ఉంటే కమ్మ నాయకులనే జగన్ అరెస్ట్ చేయిస్తున్నారు, వేధిస్తున్నారు అని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అరెస్ట్ వ్యవహారంలో బరస్ట్ అయ్యారు. దానికి ముందు ధూళిపాళ్ళ నరేంద్ర చౌదరి ఉదంతాన్ని కూడా ఆయన ఉటంకిస్తున్నారు. నిజానికి జగన్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీ నాయకులు చాలా మంది అరెస్ట్ అయ్యారు. అపుడు బీసీలే టార్గెట్ అన్నారు. ఇపుడు టీడీపీ కమ్మలను సొంతం చేసుకునే ప్రయత్నంలోనే గోరంట్ల అలాంటి మాటలు వాడారని అనుకోవాలేమో. మరో వైపు చూసుకుంటే కమ్మల మీద టీడీపీ ముద్ర ఉంది. ఇది చాలాకాలంగా వేశారు. కమ్మలలో ఎక్కువ శాతం మంది టీడీపీని సమర్ధించి ఉండవచ్చు. కానీ కాలం ఎపుడూ ఒకేలా ఉండదు. వారి వైఖరిలో కూడా మార్పు వచ్చింది. దానికి సంకేతమే 2019 ఎన్నికలలో కమ్మల ఆధిపత్యం ఉన్న చోట మెజారిటీ సీట్లు వైసీపీ పరం అయ్యాయి. ఇక ఈ ఏడాది జరిగిన లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా కమ్మల ఓట్లు పడకపోతే వైసీపీ ఏకపక్ష విజయం సాధ్యమయ్యేనా అన్న మాట కూడా ఉంది.ఏ కులమైనా కూడా ఒకే పార్టీకి కట్టుబడి ఉండదు. అలా ఎక్కడా జరగదు కూడా. టీడీపీని సమర్ధించి ఇప్పటికే నష్టపోయామని కమ్మలు బాధపడుతున్నారు కూడా. రాజకీయల్లో ఓడలు బళ్ళు అవుతాయి. అది రాజకీయ పార్టీల ఫేట్ అనుకుంటే మధ్యలో కులాలను తెచ్చి వారి కొంప ముంచడమేంటన్న బాధ కూడా కమ్మలలో ఉంది. కమ్మలు అన్ని సామాజికవర్గాలతో సఖ్యతను కోరుకుంటున్నారు. 2014 నుంచి 2019 మధ్యలో ప్రభుత్వం వారికి అనుకూలంగా పనిచేసిందన్న బురద జల్లేశారు. దాని వల్లనే వారు ఇంకా కోలుకోలేకుండా ఉన్నారు. ఇపుడు కమ్మలను వెనకేసుకురావడం ద్వారా టీడీపీ తన రాజకీయాన్ని చూసుకుంటోంది అన్న మాట అయితే ఉంది. కమ్మలు టీడీపీలోనే ఉండాలా, ఇతర పార్టీలలో ఉంటే వారు కమ్మలు కారా అంటూ వైసీపీ ఎమ్మెల్యే వసంత క్రిష్ణ ప్రసాద్ లాజిక్ గా మాట్లాడారు. మొత్తానికి టీడీపీ తనకు మద్దతు తగ్గుతోందనే కమ్మలను ఎగదోస్తోంది అన్న విమర్శలు అయితే ఉన్నాయి

## రెండు రోజులు జగన్ టూర్



గుంటూరు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: పొరుగు రాష్ట్రంలో కేసీఆర్ జనంలోకి వచ్చేశారు. ఆయన ప్రారంభోత్సవాలు, అభివృద్ధి కార్యక్రమాలు అంటూ తెలంగాణా అంతటా కలియతిరిగేస్తున్నారు. కేసీయార్ ఫాం హౌస్ అన్న విమర్శలకు చెక్ పెడుతూ ఏడు పదుల దగ్గర వయసులో కేసీఆర్ చమటోడుస్తున్నారు. ఎందువల్ల అంటే సమాధానం సులువే. తెలంగాణా పొలిటికల్ లెక్కల్లో తేడాలు వచ్చేశాయి. అటూ ఇటూ రెండు జాతీయ పార్టీలు మోహరించి ఉన్నాయి. అవి తమ కత్తులను పదును పెడుతున్నాయి. చాన్స్ దొరికితే చాలు టీయారెస్ అధికారం కుత్తుక కత్తిరించేందుకు తెగ ఉబలాటపడుతున్నాయి. దాంతోనే కేసీయార్ కరోనా వేళ కూడా రోడ్డున పడ్డారు అంటున్నారు.ఇక ఏపీలో జగన్ మీద ఒక విమర్శ ఉంది. జగన్ కేరాఫ్ తాడేపల్లి ప్యాలెస్ అని. కరోనా వేళ కూడా కాలు బయటపెట్టకుండా జగన్ పాలించాడు అంటూ ఇప్పటికీ టీడీపీ దుమ్మెత్తిపోస్తోంది. మరో వైపు అధికార యంత్రాంగాన్ని మాత్రమే నమ్ముతూ వారితోనే పాలన సాగిస్తూ జగన్ చంద్రబాబుని మరపించేస్తున్నారు. మంత్రులు ఉత్సవ విగ్రహాలు అయిపోతే ఎమ్మెల్యేలు, ఎంపీలు ఏమైపోయారో ఎవరికీ ఎరుక అంటున్నారు. ఇక వైసీపీ పార్టీ అన్నదాన్ని చంపి వైసీపీ సర్కార్ పుట్టిందని కూడా పార్టీ అభిమానులు వెటకారంగా అంటున్నారు. ఒక విధంగా చూస్తే జగన్ అధికారులు పోలీసులు ఇదే ఏపీలో పాలన అన్నట్లుగా కనిపిస్తోంది. ఈ భావన మరింత ముదరక ముందే జగన్ అలెర్ట్ అవుతున్నారు అంటున్నారు.ఏపీలో జగన్ జనాల్లోకి రావడానికి రెడీ అవుతున్నారు. కరోనా కాస్తా తగ్గాక వారంలో రెండు రోజుల పాటు జిల్లాల టూర్ కి ఆయన డిసైడ్ అయిపోయారు. జిల్లాలకు వెళ్ళి తన పాలన గురించి తెలుసుకోవడానికి ఆయన ప్రాధాన్యత ఇస్తారని అంటున్నారు తన మానసపుత్రికలు అయిన సచివాలయాలను కూడా జగన్ సందర్శిస్తారు అంటున్నారు. వాటి నుంచే సంక్షేమ ఫలాలు నేరుగా జనాల వద్దకు చేరుతున్నాయి కాబట్టి వాటి లోటు పాట్లను ఆయన నేరుగా తెలుసుకోనున్నారు. ఇక జనాల నుంచి వచ్చే స్పందను కూడా ప్రత్యక్షంగా చూడాలని ఉబలాటపడుతున్నారుట. మొత్తానికి జగన్ లో మార్పు వచ్చింది అంటున్నారు.కరోనా కొంత తగ్గడంతో ప్రధాన ప్రతిపక్షం ఏపీలో హడావుడి చేస్తోంది. చంద్రబాబు కూడా సాధన దీక్ష చేపట్టారు. టీడీపీ క్యాడర్ కూడా ఇపుడు యాక్టివ్ అవుతోంది. మరో వైపు జనసేన కూడా జనాల్లోకి వస్తోంది. విపక్షాలు కనుక ఒక్కసారి గేరు మార్చి జోరు పెంచాయి అంటే కచ్చితంగా ప్రజాభిప్రాయన్ని మార్చేందుకు ఆస్కారం ఉంటుంది అని జగన్ గట్టిగా భావిస్తున్నారు. మరో వైపు ఎన్ని పథకాలు అమలు చేస్తున్నా కూడా జనాల్లో తెలియని అసంతృప్తి ఉందని కూడా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇంకోవైపు అభివృద్ధి అన్నది లేదు. అన్నింటికంటే ముఖ్యమైన విషయం జగన్ కి సరైన ఫీడ్ బ్యాక్ రావడం లేదు. అందువల్లనే ఆయన జిల్లా టూర్లకు ప్లాన్ చేసుకుంటున్నారు అంటున్నారు. చూడాలి మరి జగన్ జనంలోకి వస్తే ఆ ఇంపాక్ట్ ఎలా ఉంటుందో.

## పెద్దారెడ్డి.. తగ్గేదెలా...?



అనంతపురం, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్యేగా అయితే గెలవనయితే గెలిచాడు కాని నియోజకవర్గంలో మాత్రం పూర్తిగా ఇబ్బంది పడుతున్నారు. వైసీపీలో 151 మంది ఎమ్మెల్యేలు గెలవగా బాగా ఇబ్బంది పడుతుంది తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఒక్కరే. సుదీర్ఘకాలం జేసీ సోదరుల కంచుకోటగా ఉన్న తాడిపత్రిని బద్దలు కొట్టి గెలిచిన కేతిరెడ్డి పెద్దారెడ్డి రికార్డు సృష్టించారు. జెయింట్ కిల్లర్ గా పేరు గాంచారు. వైఎస్ జగన్ హవాలో గెలిచిన పెద్దారెడ్డి ఆ తర్వాత మాత్రం తాడిపత్రిలో ఇబ్బందులు తప్పడం లేదు. తాడిపత్రి నియోజకవర్గంలో ఎన్నికల ఫలితాలు వచ్చిన మరుసటి రోజు నుంచే మళ్లీ ఫ్యాక్షన్ గొడవలు మొదలయ్యాయి. ఎమ్మెల్యే పెద్దారెడ్డి నియోజకవర్గంలో పట్టుకోసం ప్రయత్నించని రోజు లేదు. జేసీ ప్రభాకర్ రెడ్డిని బస్సుల అక్రమ రిజిస్ట్రేషన్ల కేసులో జైలుకు పంపగలిగారు. యాభై రోజులు జైలులో ఉన్న జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటిపైకి పెద్దారెడ్డి దాడికి వెళ్లారు. ఇరు వర్గాలు నిత్యం మోహరించుకుంటూనే ఉన్నాయి. ఇదిలా ఉండగానే పెద్దరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో తాడిపత్రి మున్సిపాలిటీ జేసీ ప్రభాకర్ రెడ్డి పరమయింది. దీనిని పెద్దారెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారు. 16 మంది కౌన్సిలర్లు తమ పార్టీ నుంచి గెలిచినా అధికారాన్ని పెద్దారెడ్డి చేజిక్కించుకోలేకపోయారు. వైసీపీ హైకమాండ్ సూచనల మేరకు ఆయనకే మున్సిపల్ ఛైర్మన్ బాధ్యతలను అప్పగించారు. తాజాగా జరిగిన రెండో మున్సిపల్ వై?స్ ఛైర్మన్ ఎంపికలో కూడా పెద్దారెడ్డికి చేదు అనుభవమే ఎదురయింది.దీంతో పెద్దారెడ్డి జేసీ ప్రభాకర్ రెడ్డిని అదుపు చేయాలని ప్రయత్నిస్తున్నారు. అధికారులు ఎవరూ సహకరించకుండా జేసీని కట్టడి చేయాలని ప్రయత్నిస్తున్నారు. ఎలాగైనా జేసీ ప్రభాకర్ రెడ్డిని మున్సిపల్ ఛైర్మన్ పదవి నుంచి దించాలన్న లక్ష్యంతోనే పెద్దారెడ్డి ఉన్నట్లు కనపడుతుంది. మరో నలుగురు కౌన్సిలర్లు తమ పార్టీలోకి వస్తే దించేయవచ్చు. అప్పటి దాకా పెద్దారెడ్డికి మనశ్శాంతి అనేది ఉండదంటున్నారు. మొత్తం మీద 151 వైసీ?ప నియోజకవర్గాల్లో తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాత్రం రాజకీయంగా రెండేళ్ల నుంచి ఇబ్బంది పడుతుండటం విశేషం.

## పోస్టులతో సరి... ఆఫీసులెక్కడ...?

విజయవాడ, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏపీ రాజకీయ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నామినేటెడ్ పోస్టులను భర్తీ చేశారు. 135 మందికి రాజకీయ ఉపాధి కల్పించారు. అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ పార్టీని నమ్ముకున్న వారికి పదవులిచ్చారు. సరే. ఇంతవరకూ బాగానే ఉంది. కానీ వీరందరికీ రాజకీయంగా పదవులు లిచ్చారు. కానీ ఆర్థికపరమైన ప్రయోజనాలు అందుతాయా? లేదా? అన్నదే ప్రశ్న. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుంటే వీరందరికీ గౌరవ వేతనం ఇవ్వడమూ కష్టమేనంటున్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏమాత్రం బాగా లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి. ఈ జగన్ సమయంలో నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడంపై అధికారుల నుంచి పెదవి విరుపులే విన్పిస్తున్నాయి. అయితే రాజకీయ పదవులు కాబట్టి నిధులు విడుదల చేయకపోయినా పెద్దగా సమస్య తలెత్తదని ప్రభుత్వ పెద్దలు చెప్పడంతో కొంత స్థిమిత పడ్డారు. నిజానికి 135 కార్పొరేషన్ల ఛైర్మన్ల ఆఫీసు మెయిన్ టెయిన్స్, వాహనాలు, గౌరవ వేతనం వంటి వాటితో నెలకు దాదాపు రెండు కోట్ల రూపాయల పైగానే బారం పడుతుంది.ఇంతకు ముందే బీసీ కులాలకు చెందిన దాదాపు 56 కార్పొరేషన్లను జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వారందరికీ ఇప్పటి వరకూ వాహనం లేదు. కనీసం ఆఫీసులో సరైన సౌకర్యాలు కూడా లేవు. ఈ కార్పొరేషన్లకు ప్రత్యేకంగా ప్రభుత్వం నిధులు కూడా విడుదల కూడా ఇంతవరకూ విడుదల చేయకపోవడంతో వారంతా అసంతృప్తిగా ఉన్నారు. ఎవరిని అడగాలో తెలియక తమ జిల్లా మంత్రుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకొచ్చారు. అయినా ఫలితం లేదు.ఇప్పుడు మళ్లీ 135 నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడంతో పార్టీ నేతలు తలలు పట్టుకుంటున్నారు. ముఖ్యంగా మంత్రులపై వత్తిడి పెరుగుతుందంటున్నారు. ఈ కార్పొరేషన్లలో ఆర్టీసీ, వీజీటీఎం, ఏపీఐఐసీ లాంటివి కొన్ని మినహాయించి మిగిలిన పోస్టులన్నీ అలంకార ప్రాయమే. మిగిలిన వాటికి నిధులు కూడా అందవు. వీరంతా బోర్డు తగిలించుకుని తిరగడమే తప్ప ఖర్చులు కూడా సొంతంగా పెట్టుకోవాల్సిన పరిస్థితి అన్న కామెంట్స్ పార్టీ నుంచే వినపడుతున్నాయి.

## ఉపఎన్నికల దాకా... నీటి వివాదం..!

అనంతపురం, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: రాయలసీమ నీటి వివాదం రానున్న ఎన్నికల వరకూ ఉంటుంది. అది రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అవసరం. సెంటిమెంట్ ను ప్రజల్లో ఉండాలంటే ఈ వివాదం ఎన్నికల వరకూ ఏదో రకంగా లైవ్ లో ఉంచాల్సిందే. అందుకే ఎవరి ప్రాజెక్టులు వారు కట్టుకుంటున్నా పరస్పరం ఆరోపణలు చేసుకుంటూ కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదులు చేసుకుంటున్నారు. ఇప్పట్లో ఈ వివాదానికి తెరపడదు. అయితే ఇది రాయలసీమలోని విపక్ష పార్టీలకు ఇబ్బంది కరంగా మారింది.రాయలసీమకు నీటిని అందించేందుకు జగన్ కష్టపడుతుంటే కనీసం మద్దతు కూడా ఇవ్వడం లేదన్న ప్రచారం వైసీపీ సోషల్ మీడియా అప్పుడే మొదలు పెట్టింది. రాయలసీమ నీటి వివాదం ఇప్పుడు ఆ ప్రాంత టీడీపీ, బీజేపీ నేతల చావుకొచ్చింది. టీడీపీ అధిష్టానం దీనిపై ఎవరూ మాట్లాడొద్దని హుకుం జారీ చేసింది. దీంతో వారంతా మౌనంగా ఉండాల్సి వస్తుంది. మౌనంగా ఉంటే తమ పట్ల వ్యతిరేకత వస్తుందన్న ఆందోళన వారిలో నెలకొని ఉంది.ఈ విషయాన్ని కొందరు సీనియర్ నేతలు చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లినట్లు చెబుతున్నారు. అయితే చంద్రబాబు మాత్రం ఇది హుజూర్ నగర్, బద్వేలు బై ఎలక్షన్ వరకే ఉంటుందని, కంగారు పడవద్దని వారికి సూచించినట్లు సమాచారం. ఇప్పటికే రాయలసీమకు హైకోర్టును తెస్తామన్న టీడీపీ న్యాయపరంగా అడ్డుకుంటుందన్న భావన ప్రజల్లో ఉంది. అందుకే ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తాడిపత్రి మినహా మరెక్కడా జెండా ఎగురవేయలేకపోయిందిహైకోర్టుతో పాటు ఇప్పుడు కొత్తగా పోతిరెడ్డి పాడు ప్రాజెక్టు విషయంలో ఏదో ఒక స్టాండ్ తీసుకోకుంటే అసలే అంతంత మాత్రంగా ఉన్న సీమ జిల్లాల్లో టీడీపీ మరింత బలహీనమవుతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఒకరిద్దరు నేతలు ఇలాగే వ్యవహరిస్తే తాము పార్టీని వీడక తప్పదని కూడా అంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో జగన్ పై విమర్శల కన్నా కేసీఆర్ పై చేయడమే మంచిదని పలువురు నేతలు చంద్రబాబుకు సూచించినట్లు తెలుస్తోంది. అయినా చంద్రబాబు మాత్రం ఓపికపట్టండి అని చెప్పడంతో సీమ నేతలు ఈ విషయంలో గొంతులు నొక్కేసుకున్నారు.

## తిరుమలకు తాకిడి



తిరుపతి, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచంలో హిందువుల ఆరాధ్యదేవుడు తిరుమల శ్రీనివాసుడు. నిత్యం ఆయన దర్శనానికి వచ్చేభక్తుల సంఖ్య లక్షలు వేలల్లోనే ఉంటుంది. కరోనా కొనసాగుతున్నా, సామాన్య భక్తులను నియంత్రించి పరిమిత టికెట్లు జారీ చేస్తున్నా వేల సంఖ్యలోనే భక్తులు శ్రీవారి దర్శనానికి వచ్చేస్తున్నారు. అలాంటి స్వామి వారికి తోడు ఇప్పుడు హనుమంతుడి జన్మస్థలం చేరనుంది. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారికంగా ఆంజనేయుడి జన్మస్థలం అంజనాద్రి వద్దే అన్నది తేల్చేసింది.శ్రీరామ దూత, చిరంజీవి ఆంజనేయుడి జన్మస్థలం పై అనేక వివాదాలు, సంవాదాలు సాగాయి. టిటిడి ఈ అంశంపై విస్తృతమైన చర్చలు, శాస్త్ర పరిశోధనలు చేసింది. చివరికి ఆంజనేయుడు జన్మస్థలం అంజనాద్రి అని ఆకాశగంగా దగ్గర ఉన్న ప్రాంతంలోనే హనుమాన్ స్వస్థలం అనే ప్రకటించడంతో ఈ ప్రాంతానికి తిరుమలేశుని తో సమానంగా భక్త జనం పోటెత్తనున్నారు. వెంకటేశ్వరస్వామితో పాటు అంజనాద్రిని కూడా దర్శించుకోనున్నారు.రామభక్త హనుమాన్ కి చెందిన ఇక్కడి ఆలయానికి కూడా మహర్దశ పట్టనుంది. టీటీడీ మాత్రం హనుమంతుడి జన్మస్థలం అంజనాద్రి మాత్రమేనని ఖచ్చితంగా చెబుతుంది. పురాణాలు, వేదాలపై అవగాహన ఉన్న వారితో ఎవరితోనైనా తాము చర్చలకు సిద్ధమని టీటీడీ అధికారులు చెబుతున్నా?. అదే విధంగా హనుమ పుట్టుక తిరుమల లో కాదన్న యుద్ధం మాత్రం ఇప్పట్లో పూర్తి స్థాయిలో తేలకపోవొచ్చు అంటున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రులలో ప్రైవేట్ దందా

అనంతపురం, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం కరోనా వైరస్ నియంత్రణకు అలుపెరగని కృషి చేస్తోంది. ఇందులో భాగంగానే వేల రూపాయల విలువ చేసే కరోనా పరీక్షలను ప్రజలందరికీ దగ్గర్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా చేయిస్తోంది. అయితే కొంతమంది కేటుగాళ్లు కొత్త దందాకు తేరలేపి ప్రభుత్వ ఆసుపత్రిలో కరోనా పరీక్షల నిమిత్తం వచ్చిన వారి నుంచి డబ్బు వసూలు చేస్తూ నిలువునా దోచుకుంటున్నారు. తాడిపత్రి పట్టణ పరిధిలోని ఏరియా ఆసుపత్రిలో రోజూ కరోనా వైరస్ పరీక్షల నిమిత్తం ప్రజల వద్ద నుంచి స్వాబ్ నమూనాలను అక్కడి వైద్యులు సేకరిస్తున్నారు. అయితే ఆసుపత్రిలో పెత్తనం చెలాయిస్తున్న కొంతమంది ప్రైవేటు వ్యక్తులు పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన వారికి మాయ మాటలు చెప్పి వారి వద్ద నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు.కరోనా పరీక్షల నిమిత్తం తాడిపత్రి ఏరియా ఆసుపత్రి వచ్చే ప్రజలను ప్రైవేటు వ్యక్తులు కలిసి ‘ఈ రోజు పరీక్షలకు చాలా మంది ఉన్నారు.. ఈ రోజు స్వాబ్ నమూనాలను తీసుకోవడం కష్టమే’ అంటూ భయపెడతారు. మాకు తెలిసిన వాళ్లు ఆసుపత్రిలో ఉన్నారు.. రూ.2500 ఇస్తే వెంటనే పరీక్షలు చేయిస్తామంటూ రోగుల వద్ద నుంచి డబ్బు వసూలు చేస్తున్నారు. ఇలాగే మంగళవారం తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి కరోనా పరీక్ష నిమిత్తం వచ్చిన ఓ వృద్ధుడికి కరోనా పరీక్ష చేయిస్తామంటూ ఆయన వద్ద నుంచి ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌లను తీసుకుని మీ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించాం.. ఇక మీకు పరీక్ష చేస్తారంటూ ఆయన వద్ద నుంచి రూ.2500 ఓ ప్రైవేటు వ్యక్తి తీసుకున్నారు. అయితే ఆ వృద్ధుడి నుంచి స్వాబ్ నమూనాను తీసుకోకపోవడంతో ఆయన సదురు ప్రైవేటు వ్యక్తిని ఫోన్‌లో సంప్రదించగా ఈ రోజు కుదరలేదు.. రేపు రండి కచ్చితంగా చేయిస్తామంటూ సమాధానం వచ్చింది. దీంతో చేసేదేమీ ఏమి లేక కరోనా పరీక్షలకు వచ్చిన వృద్ధుడు వెళ్లిపోయారు.

## ప్రజా రవాణా శాఖ రాష్ట్ర చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి కి వైయస్ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ శుభాకాంక్షలు



విజయవాడ ,ప్రజాపాలన ప్ర తినిధి : ప్రజా రవాణా శాఖ ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ పదవీ ప్రమాణం స్వీకారోత్సవ కార్యక్రమం బుధవారం ఉదయం ఆర్టీసీ హౌస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగింది .ఈ సందర్భంగా వైయస్ఆర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ కార్మికులు నాయకత్వం ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లిఖార్జున రెడ్డి ను కలిసి తమ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులకు కార్మికులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తండ్రిలాగా ఆదరించి తమ కుటుంబంలో కలుపుకొని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు నిచ్చారు. అందుకు తామంతా ఆజన్మాంతం రుణపడి ఉంటామని సంతోషాన్ని వ్యకతం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన పాదయాత్ర లో ఇచ్చిన మాట నిలబెట్టుకు ని మాట తప్పనిమడమ తిప్పని మనిషి గా తండ్రికి మించిన కొడుకుగా మంచి పేరు తెచ్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.కొంతమంది ప్రతిపక్ష పార్టీల యూనియన్ వారు కుళ్ళిన మనసుతో డి ఎ, పే స్కేల్ ఇతర రాయితీలు అడుగుతున్నారు, అడగొచ్చు కానీ కరోనా వల్ల రవాణా వ్యవస్థ కుంటుపడడం ఆ నాయకులకు తెలీదా అని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఇలాంటి నాయకుల మాటల గారడీ లో పడవద్దని కార్మికులను ఆయన కోరారు .ఇంకా రాష్ట్ర అధ్యక్షుడు దేవరాజులు మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఉద్యోగులు జగన్మోహన్రెడ్డి కుటుంబానికి ఎప్పుడు రుణపడివుంటారాన్నారు. ఇంకా చైర్మన్ మల్లికార్జున రెడ్డి ని కలిసిన వారిలో కృష్ణా జిల్లా నాయకులు శేషయ్య, సుబ్బారావు కె కె రావు , విద్యాధర పురం డిపో అధ్యక్ష కార్యదర్శులు పేతురు, పీవీ రావు గవర్నర్ పేట్ 1 ,2 మరియు ఇబ్రహీంపట్నం డిపోలు కు చెందిన ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులూ పాల్గొన్నారు..

## పెడన నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా శ్రీ కొల్లాటి నాగేశ్వర రావు



పెడన,ప్రజాపాలన ప్రతినిధి: పార్టీ పదవుల్లో వెనుకబడిన వర్గాల వారికి పెద్ద పీట వేయాలనే గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఆలోచనల మేరకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న మీదట ఈ రోజు పెడన నియోజకవర్గ బీ.సి సెల్ అద్యక్షుడిగా శ్రీ కొల్లాటి నాగేశ్వర రావు (చంటి) ని నియమించడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీ కొల్లాటి నాగేశ్వర రావు చంటి ,పెడన పార్టీ కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ ని కలిసి ,తన నియామకం పట్ల కృతజ్ఞతలు తెలియజేసి ,వారు అప్పగించిన భాద్యతను వెనుకబడిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ,పార్టీ పటిష్టత కోసం అహర్నిశం శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇస్తూ ,గౌరవ ఎమ్మెల్యే శ్రీ జోగి రమేష్ కి పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మరియు బంటుమిల్లి ఎంపీపీ అభ్యర్థులు శ్రీ కూనసాని గరుడ ప్రసాద్ మరియు శ్రీ వెలివెల చినబాబు, జడ్పీటీసీ అభ్యర్థి శ్రీమతి మైలా రత్న కుమారి కృత్తివెన్ను మరియు బంటుమిల్లి పార్టీ అధ్యక్షులు శ్రీ వైదాని ప్రసాద రాజు ,శ్రీ మలిశెట్టి రాజబాబు, చిన్న గొల్లపాలెం సర్పంచ్ శ్రీ పెనుమాల సునీల్, శ్రీ ఏలూరి రంగ బాబు తదితరులు పాల్గొన్నారు..

## మట్టి ,ఇసుక పేరుతో లంక గ్రామాలను గుల్ల చేస్తున్నారు

### రైతులు ఆందోళనలో ఎమ్మెల్యే వేగుళ్ళ. మాజీ ఎమ్మెల్యే బండారు



కొత్తపేట ప్రజా పాలన ప్రతినిధి : మట్టి ,ఇసుక అనుమతులు పేరుతో ఇష్టాను సారం తవ్వేస్తూ గోదావరి పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలను గుల్ల చేస్తున్నారని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు లు విమర్శించారులికొత్తపేట,మండపేట నియోజకవర్గాల పరిధిలో ఉన్న నారాయణలంక గ్రామంలో ఆ ప్రాంత రైతులు. గ్రామస్థులు మట్టి , ఇసుక తవ్వకాలు, బొండు ఇసుక మట్టి రవాణాకు వ్యతిరేకంగా వంట-వార్పు కార్యక్రమం నిర్వహించారు.రైతులు.గ్రామస్థులుకు సంఘీభావంగా టీడీపీ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన అనుమతికి మించి మట్టి, ఇసుక తవ్వకాలు జరిగాయని వాటిని నిలుపుదల చేయాలని జేసీ లక్ష్మీషా ని నేతలు కోరారు..అమలాపురం సమీపంలో తాండవ పల్లి లో పేదల ఇండ్ల స్థలాలు మెరక కొరకు 3.5 ఎకరాలలో 2 అడుగుల మేర మట్టి తవ్వకాలకు అధికారులు అనుమతులు మంజూరు చేశారని అయితే 15 ఎకరాల్లో 12 నుంచి 15 అడుగుల మేర మట్టి ,ఇసుకను తవ్వేశారని వారు జేసీకి ఫిర్యాదు చేశారు.నారాయణ లంకలో రైతులు భూములతో పాటు వంతెన రక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే రైతులు పక్షాన పోరాడతామని వారు స్పష్టం చేశారు....

## రైతులకు పవర్ టిల్లర్లు పంపిణీ చేసిన శాసనసభ్యులు చిర్ల



ప్రజా పాలన ప్రతినిధి కొత్తపేట : మండలం ఖండ్రిగ గ్రామంలో బుధవారం లక్ష్మీ గణపతి కష్టం హైరింగ్ సెంటర్ గ్రూప్ నకు చెందిన కుడుపూడి సత్యనారాయణ, రాయుడు ఏడుకొండలు, వాసంశెట్టి సత్తిబాబు, దూనబోయిన వరలక్ష్మి, బొక్కా వెంకటేశ్వరరావు 5 గురికి 9,25,000 రూపాయల విలువైన 5 పవర్ టిల్లర్లను శాసనసభ్యులు మరియు పి యు సి చైర్మన్ చిర్ల జగ్గిరెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు దీనిలో 40% సబ్సిడీ, 50% బ్యాంకు లోన్, 10% రైతులు చెల్లించాల్సి ఉంటుంది అని తెలియచేసారు.వై.యస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, రైతులు అందరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఖండ్రిగ గ్రామ సర్పంచ్ దూనబోయిన నవదీప శ్రీనివాస్, కొత్తపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి డేవిడ్ రాజ్, కొత్తపేట మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పెదపూడి త్రిమూర్తి శ్రీనివాస్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మార్గాన గంగాధర్, కొత్తపేటపి ఎ సి ఎస్ చైర్మన్ ముసునూరి వెంకటేశ్వరరావు, కృష్ణ బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ నసుబోలు సత్యనారాయణ, అవిడి గ్రామ సర్పంచ్ రెడ్డి చంటి తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలు నడిపే వాహన చోదకులు ప్రతి ఒక్కరు స్టాండర్డ్స్ హెల్మెట్ ధరించాలి: రూరల్ సిఐ ఆర్.రాంబాబు



ఒంగోలు ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు ఒంగోలు రూరల్ సర్కిల్ పరిధిలో ని మద్దిపాడుఎన్ హెచ్-16 పై, సంతనూతలపాడు ఎస్ హెచ్ ఈ - 39 పై, మరియు చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధి లో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది విస్తృతంగా ప్రామాణికత కలిగిన హెల్మెట్ ధారణ గురించి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఒంగోలు రూరల్ సిఐ అర్ రాంబాబు మాట్లాడుతూ ప్రజలు వాహనాలు నడిపే సమయం లో వారి భద్రత దృష్ట్యా తప్పనిసరిగా ప్రామాణికత కలిగిన హెల్మెట్ ధారణ హెల్మెట్లను ధరించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణాలకు రక్ష అని, జిల్లా లో సంభవించే రోడ్డు ప్రమాదాల లో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవటం వలన ఎక్కువగా మరణాలకు గురి అవుతున్నారని తెలిపారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ప్రమాదాలు జరిగేటప్పుడు హెల్మెట్ అనేది ఒక రక్షణ కవచం లాగా కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రజలకు సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం మీ జీవితానికి ప్రమాదకరమని, హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలు మరియు ధరించకపోవడం వలన జరిగే అనర్దాలు గురించి ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించడం జరిగింది.ప్రజలు వారి కోసం వారి పై ఆధారపడిన కుటుంబ సభ్యుల కోసం తప్పనిసరిగా ప్రామాణికత కలిగిన ఐఎస్ఐ మార్క్ కలిగిన హెల్మెట్లు ధరించాలని తెలిపారు. వాహనదారుల నిర్లక్ష్యం మీ పిల్లలు, మీ కుటుంబ సభ్యులు పాలిట శాపంగా పరిణమించకుండా చూసుకోవాలని సూచించారు. జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారుల పై కేసులు నమోదు చేసి వారి పై ఈ చలానా విధించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో మద్దిపాడు ఎస్సై .నాగరాజు, సంతనూతలపాడు ఎస్సై .రాజారావు, చీమకుర్తి .నాగశివారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## చీకటి రోజులను రైతులు ఇంకా మరిచిపోలేదు

### రైతు స్పందన కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపిందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. గుణదల ప్రాంతంలోని 1వ వార్డు సచివాలయంలో నిర్వహించిన రైతు స్పందన(రైతు సమస్యల పరిష్కార వేదిక) కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఉద్ధంటి సునీత సురేష్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రం ద్వారా అన్నదాతలకు ఎరువులు మరియు ఈ-క్రాప్ నమోదు ధృవీకరణ పత్రాలను అందజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు హయాంలో చూసిన చీకటి రోజులను రాష్ట్ర రైతాంగం ఇంకా మరచిపోలేదని ఈ సందర్భంగా మల్లాది విష్ణు గుర్తు చేశారు. వైఎస్ జగన్మోహన్రెడ్డి పరిపాలన రైతుల్లో ఆత్మ విశ్వాసం నింపిందని, రైతులు తమ సొంత కాళ్లపై నిలబడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా చంద్రబాబు హయాంలో ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు బకాయిలు పెట్టిన రూ.990 కోట్లను.. జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారం చేపట్టగానే చెల్లించడం జరిగిందన్నారు. మరోవైపు దేశంలో మరెక్కడా లేని విధంగా రైతులపై పైసా కూడా ఆర్థిక భారం పడనీయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతు ప్రయోజనాలే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. మరోవైపు ప్రతీ నెల మొదటి మరియు మూడవ బుధవారం నిర్వహించే రైతు స్పందన కార్యక్రమాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మల్లాది విష్ణు గారు కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.రఘురాం, డిప్యూటీ తహశీల్దార్ చంద్రమౌళి, ట్రాన్స్ కో ఏఈ ఆర్.సూర్యనారాయణ, మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కె.సుధారాణి, స్థానిక నాయకులు ఉద్ధంటి సురేష్, మహేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బండి వేణు, రమణి, సత్యవతి, బుంగా రాము, అప్పల నాయుడు, యలమంద తదితరులు పాల్గొన్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 05, ఆగష్టు 2021

# అబద్ధాలలో ఆరితేరిన మోడీ సర్కార్..!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి వారంలోనే మోడీ ప్రభుత్వ స్వభావం గురించి చాలా విషయాలు వెల్లడయ్యాయి. కొద్ది రోజుల వ్యవధి లోనే ప్రభుత్వం రెండు అబద్ధాలను నమోదు చేసింది. భారత్‌లో పెగాసస్ స్పై వేర్‌ను ఉపయోగించడంపై మీడియాలో వచ్చిన వార్తలను సమాచార సాంకేతిక శాఖ మంత్రి నిర్ద్వంద్వంగా తోసిపుచ్చుతూ ఒక ప్రకటన చేశారు. అనధికారికంగా ఎవరిపైనా ఎలాంటి నిఘా లేదని స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యులొకరు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆరోగ్య శాఖ సహాయ మంత్రి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఆక్సిజన్ కొరత కారణంగా ఎవరూ మరణించలేదంటూ దిగ్భ్రాంతికరమైన రీతిలో ప్రకటించారు. ఈ రెండు తప్పుడు ప్రకటనలు మోడీ ప్రభుత్వ నిరంకుశవాదాన్ని తెలియచేస్తున్నాయి. పార్లమెంట్, ప్రజల పట్ల ధిక్కారాన్ని తెలియచేస్తున్నాయి. వాస్తవాలను తిరస్కరించడం, అబద్ధాలు చెప్పడం ఈ ప్రభుత్వ వైఖరిగా మారిపోయింది. దేశం వ్యాక్సిన్ కొరతను ఎదుర్కొంటున్న సమయంలో, ఎలాంటి కొరత లేదని ప్రభుత్వం చెప్తూ వచ్చింది. పైగా వ్యాక్సిన్ కొరత గురించి ఫిర్యాదు చేసిన రాష్ట్రాలు రాజకీయాలకు పాల్పడుతున్నాయంటూ ఆరోపించింది. లేదా ప్రజలకు వ్యాక్సిన్ వేయడంలో అసమర్థంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపణలు చేసింది. కోవిషీల్డ్, కోవాక్సిన్ తయారీ సంస్థలు ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్ల సంఖ్య, టీకా వేసేందుకు అందుబాటులో వున్న డోసుల సంఖ్యను పార్లమెంట్‌కు వెల్లడించడంలో ప్రభుత్వం మూడు భిన్నమైన కథనాలు వినిపించిందన్నది వేరే విషయం. వ్యాక్సిన్ ఉత్పత్తి రేటు పెరగలేదన్నది, అందుబాటులో వున్న వ్యాక్సిన్ల సంఖ్యను ప్రభుత్వం ఎక్కువ చేసి చెబుతోందన్నది వాస్తవం. కోవిడ్ వల్ల మరణించిన వారి సంఖ్యను తక్కువ చేసి చెప్పలేదని ప్రభుత్వం పదే పదే చెప్తోంది. కానీ మరోపక్క అధికారిక మృతుల సంఖ్యకు కనీసం పది రెట్లు ఎక్కువగా మరణాలు సంభవించాయని అధ్యయనాలు పేర్కొంటున్నాయి. విశ్వసనీయమైన డేటా కొరవడడం లేదా తప్పుడు సమాచారానికి సంబంధించిన సమస్య కాదు ఇది. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కొనడంలో ఉత్తరప్రదేశ్‌లోని ఆదిత్యనాథ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ప్రధాని ప్రశంసించడంలో ఇది స్పష్టంగా కనిపిస్తోంది. వర్షాకాల సమావేశాలు ప్రారంభం కావడానికి కొద్ది రోజులు ముందుగా 15వ తేదీన వారణాసిలో ఈ అధ్యయనాలను 'నరిపోలనివి' గా అభివర్ణించారు. ఉత్తరప్రదేశ్‌లో కరోనా సెకండ్ వేవ్‌ను ఎదుర్కొనడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమవడం, గంగా నదిలో శవాలు తేలుతూ కనిపించడం, వందలాది మృతదేహాలను గంగానది ఒడ్డున ఒకే చోట పూడ్చి పెట్టడం, ఎలాంటి చికిత్సలు అందుబాటులో లేకుండా గ్రామాలకు గ్రామాలు వైరస్ దాడితో విలవిల్లాడిపోతున్నాయని వచ్చిన వార్తలతో నిమిత్తం లేకుండా మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించిన తీరు అసాధారణమైనది. వాస్తవాలను లేదా సత్యాలను అసంగతమైనవిగా లేదా అంనబద్ధమైనవిగా పరిగణించే ప్రభుత్వమిది. వాస్తవాలు, వాస్తవిక పరిస్థితులను విస్మరిస్తూ తనదైన రీతిలో భాష్యం చెప్పే ప్రభుత్వమిదని మోడీ వైఖరి చూస్తే అర్ధమవుతోంది. ప్రజల ఉద్యోగాలను, పాతుకుపోయిన వ్యక్తిగత విశ్వాసాలను ఆకట్టుకునేలా చిత్రించడమే ప్రస్తుత పరిస్థితి. దీనికి సత్యంతో ఏమాత్రం సంబంధం (పోస్ట్–ట్రూత్) లేదు. అవి వ్యాక్సిన్లు గానీ లేదా ఆక్సిజన్ కొరత కారణంగా సంభవించిన మరణాలు కానీ లేదా కోవిడ్ మరణాల వాస్తవ సంఖ్య కానీ ఏదైనా మోడీ ప్రభుత్వ వైఖరి ప్రజల ప్రాణాల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోంది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఏ ప్రభుత్వానికైనా ఇది సరికాదు. ఒక పక్క పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుగుతుంటే మరోపక్క – గతేడాది ప్రభుత్వం ఆమోదించిన మూడు వ్యవసాయ చట్టాలను నిరసిస్తూ రైతాంగం చేస్తున్న ఆందోళనలను ప్రముఖంగా ప్రస్తావిస్తూ జంతర్ మంతర్ కూడలిలో ప్రతి రోజూ కిసాన్ సంసద్ (పార్లమెంట్) జరుగుతోంది. ఢిల్లీ సరిహద్దుల్లో 8 మాసాల పాటు సుదీర్ఘంగా ఆందోళనలు కొనసాగించిన తర్వాత తమ స్వంతంగా పార్లమెంట్‌ను నిర్వహించుకోవాలని రైతు సంఘాలు నిర్ణయించాయి. పోలీసులు దీన్ని తీవ్రంగా ప్రతిఘటించినా జరుగుతోంది. ఇక్కడ కూడా, బిజెపి ప్రభుత్వ ప్రతిస్పందన సమస్యను విస్మరించేలా వుంది. దేశంలో వ్యవసాయం, రైతులకు సంబంధించి అంతా సాఫీగానే కొనసాగుతోందని చెప్పడానికి నటిస్తోంది. అక్కడ సమస్య వుందని మనం గుర్తించలేకపోతే అక్కడసలు సమస్యే లేదన్నది ఈ నిరంకుశ ప్రభుత్వ వికృత ధోరణిగా వుంది. ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలకు సంబంధించి దేనికైనా పార్లమెంట్‌లో జవాబుదారీగా వుండేందుకు నిరాకరించడంతో ఒక రకమైన వింత పరిస్థితికి దారి తీస్తోంది. విచారణ జరపాల్సిన తప్పులేవీ జరగలేదంటూ రాఫెల్ ఒప్పందంపై దర్యాప్తుకు మోడీ ప్రభుత్వం పదే పదే తిరస్కరిస్తున్నందున ఇక ఫ్రాన్స్‌లో జరిగే జుడిషియల్ విచారణలోనే ఈ ఒప్పందానికి సంబంధించిన వాస్తవాలు వెలుగు చూడాల్సి వుంది. ఫ్రాన్స్ ప్రభుత్వం పెగాసస్ కుంభకోణంపై దర్యాప్తు జరుపుతోంది. ఇజ్రాయిల్ కంపెనీ ఎన్ఎస్ఓ తయారుచేసిన స్పైవేర్ విక్రయాలు, ఉపయోగాలకు అనుసరించిన పద్ధతులపై సమీక్ష జరుపుతామని ఇజ్రాయిల్ ప్రభుత్వం ప్రకటించింది. కానీ భారత్‌లో మాత్రం అటువంటి విచారణ ఏదీ జరగడం లేదు. ఎందుకంటే ఇజ్రాయిల్ నుండి అటువంటి స్పైవేర్‌ను కొనుగోలు చేయడానికి ప్రభుత్వ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయని అంగీకరించడానికే ఈ ప్రభుత్వం తిరస్కరిస్తోంది. మోడీ ప్రభుత్వం దృష్టిలో సత్యం అనేది సంతలో సరుకులా వుంది. హిందూత్వ, నయా ఉదారవాద ఎజెండాల అమలే దాని లక్ష్యం. జనాభా నియంత్రణ, అన్ని రకాల పశువుల వధపై నిషేధం, లవ్ జిహాద్ చట్టాలు వంటి వాటిని ఎటువంటి అంతరాయం లేకుండా బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇక కేంద్రం విషయానికి వస్తే, బడా కార్పొరేట్లను మరింత సుసంపన్నులను చేయాలన్నది అభిమతంగా వుంది. ఇందుకు గాను అత్యంత ప్రమాదకరమైన రీతిలో ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ చర్యలు చేపడుతోంది. బడా కార్పొరేట్ల రుణాలను రద్దు చేస్తోంది. ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులును ఎదుర్కొనేందుకు, కోవిడ్ వల్ల దెబ్బతిన్న ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు ఉపశమనం కలిగించేందుకు పెద్ద ఎత్తున నిధులు అవసరమైనప్పటికీ కార్పొరేట్లకు, సంపన్నులకు పన్నులను పెంచడానికి నిరాకరిస్తోంది.

# మసకబారుతున్న బిజెపి ప్రాభవం!

న్యూ ఢిల్లీ ఆకాశాన కారు చీకట్లలా మేఘాలు అలముకున్నాయి. అవి, దేశ రాజకీయ వాతావరణాన్ని ప్రతిబింబించే విధంగా ఉన్నాయనడం సత్య దూరం కాదు. పార్లమెంట్ సమావేశాలు జరిగిన ప్రతిసారీ రకరకాల ఉద్యమాలు నిర్వహించే ప్రజలు జంతర్‌మంతర్ సమీపంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించడం సాధారణం. ప్రభుత్వం తమ నిరసనలను పట్టించుకుంటుందనే ఆశపెద్దగా లేకపోయినా ఏదో ఒక రోజుపాలకుల గుండెలు కరగకపోతాయా అని ప్రజలు ఎదురుచూస్తూనే ఉంటారు. ప్రజల అసహనం పెల్లుబుకినప్పుడు జంతర్‌మంతర్ వద్ద వాతావరణం కూడా మారిపోతుంది. 2004లో యుపిఏ ప్రభుత్వం ఏర్పడి ఏడేళ్లు పూర్తయిన తర్వాత రాజకీయ పరిస్థితి ఇదే రకంగా వేడెక్కడం స్పష్టంగా కనిపించింది. 2011లో యుపిఏ ప్రభుత్వంలో అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే నిర్వహించిన ఉద్యమం ఆ ప్రభుత్వ పతనానికి నాంది పలికింది. 2011 జూన్‌లో బాబా రామ్‌దేవ్ నిరాహారదీక్ష నిర్వహిస్తున్న రాంలీలా మైదాన్‌లో అర్ధరాత్రి పోలీసులు దాడి చేసి జనాన్ని చెదరగొట్టారు. 2012లో నిర్భయ అత్యాచార ఘటనకు వేలాది ప్రజలు స్పందించారు. జంతర్‌మంతర్ వద్దా, ఇండియాగేట్ వద్దా విద్యార్థినీ విద్యార్థులను, యువకులను అడ్డుకోలేక పోలీసులు నానా అవస్థలు పడ్డారు. అన్నిటి పర్యవసానంగా 2014లో యుపిఏ ప్రభుత్వం గద్దె దిగి మోదీ సారథ్యంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు కూడా చరిత్ర మరోరకంగా పునరావృతమవుతుందా? మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడేళ్లైనప్పటి నుంచీ ఏదో రూపంలో నిరసన ధ్వనులు వినపడుతూనే ఉన్నాయి. పౌరసత్వ చట్టానికి వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలు, జామియా, జేఎన్‌యూలో విద్యార్థి నిరసనలు... ఇవన్నీ కొన్ని రోజుల పాటు ఎంత ఉద్రిక్త వాతావరణాన్ని కల్పించాయో అంతే వేగంగా సద్దుమణిగాయి. 9 నెలలుగా ఢిల్లీలో రైతుల నిరసన ప్రదర్శనలు జరుగుతూనే ఉన్నాయి. ఇవన్నీ ఒక ఎత్తు అయితే కరోనా లాక్‌డౌన్ సందర్భంగా లక్షలాదివలస కార్మికులు మైళ్లకు మైళ్లు నడిచి వెళ్లడం, కరోనా రెండో ప్రభంజనం సందర్భంగా వేలాది రోగులు ఆక్సిజన్ సౌకర్యాలులేక మరణించడం, ఆర్థికవ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో పాటు ధరలు ఆకాశానికి అంటడం మోదీ ప్రభుత్వ వైఫల్యాలను, హ్రస్వదృష్టిని బహిర్గతం చేశాయి. మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కూడా పదేళ్లు పాలించినందువల్ల మోదీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం కూడా పదేళ్లు కొనసాగడం పెద్ద విశేషం కాకపోవచ్చు. రెండు ప్రభుత్వాల్లోనూ ఏడేళ్ల పాలన తర్వాత వాటి పాలనా వైఫల్యాలు కొట్టొచ్చినట్లు కనపడ్డాయి. పరిస్థితి మారుతున్నదని భావిస్తున్నందువల్లే ప్రతిపక్షాలు ఇప్పటి నుంచే ఏకం కావడానికి సన్నద్ధమవుతున్నాయి. ప్రజాసమస్యలకు తోడుగా పెగాసస్ నిఘా అంశం వారిని ఏకం చేసింది. రెండువారాలుగా పార్లమెంట్‌ను ప్రతిపక్షాలు స్తంభింపచేయడం, మొత్తం ప్రతిపక్షాలన్నీ ఏకం కావడం విస్మరించదగ్గ పరిణామం కాదు. రెండవది, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడిప్పుడే ప్రతిపక్షాలతో స్వంతంగా మాట్లాడగల ఆమోదయోగ్యత సంపాదించుకోగలగడం. ఒకప్పుడు రాహుల్‌ను ఏ మాత్రం పట్టించుకోని నేతలంతా ఇప్పుడు ఆయన ఏర్పాటు చేసిన అల్పాహార విందు సమావేశానికి హాజరు కావడం కూడా గుర్తించదగ్గ విషయం. భవిష్యత్‌లో రాహుల్ నాయకత్వ శైలి ఎలా ఉంటుందో ఇప్పుడే చెప్పలేకపోయినప్పటికీ ఒకరకంగా ప్రతిపక్షాలను ఏకం చేసిన, ఉన్న మిత్రపక్షాలను కోల్పోయిన ఘనత మోదీ ప్రవర్తనాశైలికే దక్కుతుంది. అంతే కాదు, ప్రతిపక్షాలను ఏ మాత్రం లెక్కచేయకుండా వారిని పూచికపుల్లలుగా చూసే మనస్తత్వం కూడా వారిని ఏకం చేస్తోంది. ప్రతిపక్షాలను భయకంపితుల్ని చేయడం, రకరకాల దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం ద్వారా ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నం చేయడం మాత్రమే కాదు, పార్లమెంట్‌లో కీలకబిల్లుల విషయంలో తమను విశ్వాసంలోకి తీసుకోకపోవడం, పార్లమెంటరీ కమిటీలను బేఖాతరు చేయడం, ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు కనీసం తమతో చర్చించాలన్న ఆలోచనే లేకపోవడం విపక్షాలను అవమానగ్రస్తుల్ని చేసి ఏకం చేస్తోంది. యుపిఏ ప్రభుత్వం చివరి మూడేళ్లలో బలహీనమైనట్లుగా మోదీ ప్రభుత్వం కూడా బలహీనపడుతుందా అన్న విషయంచెప్పడానికి వీల్లేదు. ఇందుకు కారణాలు అనేకం ఉన్నాయి. యుపిఏ పదేళ్లూ సంకీర్ణ ప్రభుత్వాన్ని నడిపింది. కాని మోదీ తన ఆకర్షణ మూలంగా బిజెపికి పూర్తి మెజారిటీని రెండు సార్లూ సాధించి పెట్టారు. కాంగ్రెస్‌తో పోలిస్తే బిజెపి అంత బలహీనమైన పార్టీ కాదు. దానికి ఒక బలమైన, మొత్తం పార్టీని, ప్రభుత్వాన్ని తన గుప్పిట్లో ఉంచుకోగల నాయకుడు ఉన్నారు. 2014 ముందు నుంచీ ఈ నాయకుడు తనకు తిరుగులేదన్నట్లుగా, దేశంలో అధ్యక్షపాలన నిర్వహిస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కాని యుపిఏకు కానీ, మొత్తం ప్రతిపక్ష కూటమికి కానీ అలాంటి నాయకుడు లేనే లేడు. 2014లో నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చే నాటికి బిజెపి ఏడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నది. ప్రస్తుతం 12 రాష్ట్రాల్లో స్వంతంగా అధికారంలో ఉండగా, ఆరు రాష్ట్రాల్లో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇప్పుడు కాంగ్రెస్, కాంగ్రెస్ మిత్రపక్షాలు కలిసి ఆరు రాష్ట్రాల్లోనే అధికారంలో ఉన్నాయి. 2024 నాటికి ఈ పరిస్థితి మారి కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు, ఇతర బిజెపియేతర ప్రతిపక్షాలు పై చేయి సాధిస్తే కానీ మోదీని ఎదుర్కోవడం సాధ్యం కాకపోవచ్చు. ముఖ్యంగా ఈలోపు ఎన్నికలు జరుగనున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్, కర్ణాటక, గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ తదితర రాష్ట్రాల్లో బిజెపిపై కాంగ్రెస్, ప్రతిపక్షాలది పైచేయి కావాలి. ఆ తర్వాతే వారంతా ఒక కూటమిగా ఏకం కావడం, బిజెపికి ప్రత్యామ్నాయం ఏర్పడడం ఆచరణలో సాధ్యమవుతుంది. ఆ తర్వాతే ఎవరు నాయకుడన్న విషయం చర్చకు వస్తుంది. అందుకే ప్రతిపక్షాల ఐక్యత అనేది ఒక క్రమం అని, నేత ఎవరైనా తనకు అభ్యంతరం లేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అన్నారు. మోదీకి కూడా అంతర్గతంగా సమస్యలు మొదలు కాలేదని చెప్పలేం. బహుశా పార్టీలో, ప్రభుత్వంలో పట్టు బిగించేందుకే ఆయన కేంద్రమంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరిపి వివిధ వర్గాలకు స్థానం కల్పించాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో యోగి అదిత్యనాథ్‌ను కదపాలని ఒక దశలో ఆలోచించి వెనక్కు తగ్గాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు యోగి అద్భుతంగా పాలిస్తున్నారని ప్రధానమంత్రి, హోంమంత్రి ఇద్దరూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. అది వారి రాజకీయ అవసరం. కర్ణాటకలో తప్పనిసరై యడ్యూరప్ప అనుయాయుడినే ముఖ్యమంత్రిగా నియమించాల్సి రావడం బిజెపి అధిష్ఠానం బలహీనత తప్పమరేమీ కాదు. అంతమాత్రాన కర్ణాటకలో ఆ పార్టీ అధికారం నిలబెట్టుకోగలుగుతుందా అన్నది చెప్పలేం. ఇప్పుడున్న అధికారం కూడా ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడం వల్ల వచ్చిందే కాని సహజంగా వచ్చింది కాదు. కర్ణాటకలో అధికారం నిలబెట్టుకోవడం మాత్రమే కాదు, దక్షిణాదిన మిగతా రాష్ట్రాల్లో కూడా బిజెపి ప్రవేశించే అవకాశాలు అతి కష్టంగా మారాయి. ఇతర రాష్ట్రాల్లో అధికారం స్థిరంగా ఉండాలంటే కూడా బిజెపి అధిష్ఠానం ఎన్నో ఎత్తుగడలు వేయాల్సి ఉంటుంది. మోదీ సారథ్యంలోని కేంద్రప్రభుత్వ విధానాలవల్ల పెద్దఎత్తున ఊపు వచ్చి జనం ఓటు వేసే పరిస్థితులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. ఆయన ఉపన్యాసాలు కూడా గతంలో లాగా ఆకట్టుకోకపోగా, సోషల్ మీడియాలో వ్యతిరేక వ్యాఖ్యలను ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో బిజెపి విస్తరణ ఆగిపోయిందా, ప్రస్తుతం రివర్స్ గేర్‌లో ఉన్నదా అన్న అనుమానాలు రాజకీయ పరిశీలకులలో ప్రారంభమయ్యాయి. ఈ సంధి పరిస్థితుల్లో జనం చేసే ఆందోళనలే ప్రతిపక్షాలకు ఊతం ఇస్తాయి. ఏ ప్రతిపక్షం అండ లేకుండా రైతులు ఇన్నాళ్లు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టు వదలని విక్రమార్కుల్లాగా మళ్లీ వారు జంతర్ మంతర్ వద్ద నిరసనకు పూనుకుంటున్నారు. దేశంలో పలుచోట్ల ఉపాధి కల్పనావకాశాలు దెబ్బతినిపోగా, ఉన్న ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు అభద్రతలో పడ్డారు. రెండు రోజుల పాటు ఢిల్లీలో విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం ఆందోళన చేసిన వందలాది ఉద్యోగుల్లో ఈ అభద్రత ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. పెట్రోలు, డీజిల్‌తో పాటు నిత్యావసర వస్తువుల ధరల పెరగడాన్ని బిజెపి నేతలు కూడా సమర్థించుకోలేకపోతున్నారు. 'చెప్పకండి, ఆకాశానికి చిల్లు పెట్టడం సాధ్యం కాదని. ఆత్మవిశ్వాసంతో ఒక రాయి ఎత్తి గాలిలో బలంగా విసరండి చాలు..' అని ప్రముఖ హిందీ కవి దుష్యంత్ కుమార్ ఎమర్జెన్సీ సమయంలో ఇదే విధంగా దేశ రాజకీయాలపై దట్టంగా అలముకున్న నల్లటి మేఘాలను చూసి రాశారు. ప్రస్తుత పరిస్థితి అదేవిధంగా ఉన్నది.





## వారసత్వ సంపదని కాపాడుకుందాం!

మనదేశంలో అనేక చారిత్రక కట్టడాలు, నిర్మాణాలు ఉన్నాయి.తెలుగు రాష్ట్రాలలో కూడా ఇటువంటి కట్టడాలు చాలా వున్నాయి.తాజాగా కాకతీయుల కాలంలో క్రీస్తు శకం 1213లో నిర్మించిన రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ హోదా దక్కింది. చైనాలోని ఫూజౌ లో నిర్వహిస్తున్న యునెస్కో హెరిటేజ్ కమిటీ సమావేశాలలో ప్రపంచం వ్యాప్తంగా 21 దేశాల ప్రతినిధులు ఓటింగ్ ప్రక్రియలో పాలుపంచుకొన్నారు. 17 దేశాల వారు రామప్పకు అనుకూలంగా ఓటు వేశారు. రామప్పకు వారసత్వ హోదా ఇచ్చే విషయంపై నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం 2020 సంవత్సరానికి మన దేశం నుండి రామప్ప దేవాలయాన్ని వారసత్వ కట్టడంగా గుర్తించడం కోసం ప్రతిపాదనలు పంపింది. ప్రపంచవ్యాప్తంగా 255 కట్టడాలు యునెస్కో వారసత్వ హోదా గుర్తింపు కోసం పోటీ పడ్డాయి. రామప్ప కట్టడం యునెస్కో జాబితాలో చోటు సంపాదించుకోవడం భారతీయులందరికీ గర్వకారణం. యునెస్కో రామప్పకు వారసత్వ హోదా ఇవ్వడం ద్వారా ఎనిమిది వందల సంవత్సరాల నాటి రామప్ప దేవాలయానికి తగిన గుర్తింపు లభించింది. భవిష్యత్తులో మరిన్ని నిధులు వచ్చి అభివృద్ధి జరిగే అవకాశం ఉంది. తద్వారా రామప్ప గొప్ప పర్యాటక ప్రాంతంగా మారే అవకాశం ఉంది.దేశంలో 3,867 చారిత్రక కట్టడాలు ఉండగా ఇప్పటివరకు 40 చారిత్రక ప్రాంతాలకు మాత్రమే యునెస్కో జాబితాలో చోటు దక్కింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 137 చారిత్రాక కట్టడాలు ఉన్నా 2020 వరకు ఒక కట్టడానికి కూడా వారసత్వ సంపదగా గుర్తింపు లభించలేదు. ఏటా యునెస్కో గుర్తింపు కోసం దేశం నుండి రెండు, మూడు దరఖాస్తులను కేంద్రం పంపిస్తుంది.చారిత్రక కట్టడాలని, నిర్మాణాలని రక్షించుకుంటే అనేక ఉపయోగాలు ఉన్నాయి.భావి తరాలకు దేశ చరిత్ర తెలుస్తుంది.ఆయా ప్రాంతాలని పర్యాటక కేంద్రాలుగా మార్చవచ్చు. వాటి వల్ల మనకు విదేశీ మారక ద్రవ్యం లభిస్తుంది. వీటితోపాటు శాసనాలని,తాళపత్ర గ్రంధాలనికూడా భద్రపరచవలసిన అవసరం ఉంది. తెలుగు రాష్ట్రాలు విభజన తరువాతవీటి పంపిణీపై ఇంకా దృష్టి పెట్టలేదు.ఇటువంటి నిర్మాణాలని కాపాడుకునేందుకు నిధులు మంజూరు చేయాలి.పరిశోధకులని ప్రోత్సహించాలి.తాజ్ మహల్ వంటి కట్టడాలు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయి.మరికొన్ని కట్టడాలు శిథిలావస్థకు చేరుకున్నాయి.ఇటువంటివి వాటికి మరమ్మతులు చేపట్టాలి.కొన్ని కట్టడాలని చూడాలంటే తగిన రవాణా సౌకర్యం లేదు.ఇటువంటి నిర్మాణాలని గుర్తించి ఆ ప్రాంతాల్లో తాగునీరు ,ఆహారం వంటి కనీస సదుపాయాలు కల్పించాలి.రాత్రి వేళ ప్రయాణికులకి భద్రత కల్పించాలి.పర్యాటక ప్రాంతాలకు విస్తృత ప్రచారం కల్పించాలి.అప్పుడే మన వారసత్వ సంపదని భవిష్యత్ తరాలకు అందించగల్గుతాము.

యం. రాం ప్రదీప్
తిరువూరు,9492712836

# స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి: జాయింట్ కలెక్టర్

ఏలూరు,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: గృహ నిర్మాణాలకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు ఇబ్బందులను సంబంధిత శాఖల అధికారుల నుండి తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని డివిజినల్ స్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా ఏలూరు, జంగారెడ్డిగూడెం డివిజనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని బుధవారం స్థానిక గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించారు. ఆర్డివోలు, ఎంపీడీవోలు, గృహ నిర్మాణశాఖ ఈఈలు, డిఇలు, ఆర్ బ్ల్యూఎన్, విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ సమీక్ష సమావేశానికి గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు, దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి హాజరయ్యారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ (హౌసింగ్) సూరజ్ ధనుంజయ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న కాలనీలలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు స్థానిక ప్రజాప్రతినిధుల సమన్వయంతో పరిష్కరించి నిర్మాణాలు వేగవంతం చేయాలని అన్నారు. అన్ని లేఅవుట్లలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా వాటర్ వర్క్స్ ,లెవలింగ్ కు సంబంధించి ఎటువంటి పనులు పెండింగ్ లేకుండా పూర్తి కావాలన్నారు. అప్రోచ్ రోడ్లను ఉపాధి హామీ నిధులతో చేపట్టాలన్నారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు గృహనిర్మాణశాఖకు చెందిన అధికారులు, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి నిర్మాణాలలో ఎదురవుతున్న సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకోవాలి అన్నారు. పరిష్కారం కాని వాటిని మాత్రమే జిల్లా స్థాయి సమావేశానికి తీసుకురావాలని అధికారులను కోరారు. గృహ నిర్మాణాలు జరుపుకునేందుకు ముందుకు వస్తున్న కాలనీలలో లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, స్టీల్ ,ఇసుకను అందుబాటులో ఉంచాలన్నారు. లబ్ధిదారుల్లో ఎక్కువ మంది స్వయం సహాయక సంఘసభ్యులుగా ఉన్నారని, వారికి బ్యాంకుల నుండి రుణాలు మంజూరు చేసేందుకు అధికారులు సహకరించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ కోరారు. గోపాలపురం శాసనసభ్యులు తలారి వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నవరత్నాలలో భాగంగా పేదలందరికీ ఇండ్లు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని, జిల్లా వ్యాప్తంగా ఒక లక్షా 70వేల మందికి పైగా లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు లక్ష్యం కాగా తొలిదశలో 15లక్షలకు పైగా గృహాలు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. లేఅవుట్లలోమౌలిక వసతుల కల్పనలో భాగంగా నియోజకవర్గ పరిధిలో కొన్నిచోట్ల లెవలింగ్, వాటర్ కనెక్షన్, విద్యుత్ పోల్స్ లకు సంబంధించిన పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను కోరారు. న్యాయస్థానాల పరిధిలో ఉన్న కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. లేఅవుట్ లలో బోర్ వెల్స్ ,లెవెలింగ్, అప్రోచ్ రోడ్ల పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. అధికారులు సమన్వయంతో ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రజాప్రతినిధులుగా తమ సహకారం ఉంటుందని శాసన సభ్యులు అన్నారు. దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ లేఅవుట్లలో అంతర్గత రహదారులు, అప్రోచ్ రోడ్లు, మెరక పనులు త్వరితగతిన పూర్తి చేస్తే లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగంగా నిర్మించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. న్యాయస్థానాల పరిధిలో ఉన్న కోర్టు కేసులు త్వరితగతిన పరిష్కారానికి ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలన్నారు. నిధులకు ఎటువంటి కొరత లేదని, నిర్మాణం పూర్తయిన వెంటనే బిల్లులు చెల్లించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం 2022 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి అయితే ఎక్కువ మందికి లబ్ధి చేకూర్చినవారం అవుతామని అన్నారు. కొన్ని లేఅవుట్లలో అప్రోచ్ రోడ్లకు భూసేకరణ చేయవలసి ఉందని ఆ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని లేఅవుట్లలో విద్యుత్ పోల్ కనెక్షన్లను ఏర్పాటు చేయాలని, వాటివల్ల నిర్మాణ సమయములో లబ్ధిదారులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గృహ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్న చోట స్టీల్, సిమెంట్ ,ఇసుక డంప్ చేసి అందుబాటులో ఉంచాలని కోరారు. అన్ని లేఅవుట్లలో గోడౌన్స్ ఏర్పాటుచేసి సరుకు నిల్వ చేయాలని కోరారు. 90 రోజుల్లో ఇళ్ల పట్టా దరఖాస్తులను ఆన్ లైన్ లో త్వరితగతిన నమోదు చేయాలని కోరారు. కొత్తగా అర్హత పొందిన లబ్ధిదారులకు గృహ నిర్మాణాలు జరుపుకునేందుకు అవసరమైన భూసేకరణ చేయాలని రెవెన్యూ అధికారులను శాసనసభ్యులు అబ్బయ్య చౌదరి కోరారు. జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ గృహ నిర్మాణాల విషయంలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అధికారులు తమ దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. స్థానికంగా ఎదురయ్యే ఇబ్బందులు సమస్యలను శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని కోరారు. అన్ని లేఅవుట్లలో ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు చేసి విద్యుత్ కనెక్షన్లు అందుబాటులో ఉంచాలని, పైప్ లైన్ ,బోర్ వెల్స్, అప్రోచ్ రోడ్లు ,అంతర్గత రోడ్లు త్వరితగతిన నిర్మించి లబ్ధిదారులు గృహ నిర్మాణాలు జరుపుకునేందుకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఏలూరు ఆర్డీఓ వి. రచన, జంగారెడ్డిగూడెం ఆర్డీవో ప్రసన్న లక్ష్మి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.వేణుగోపాల్, ఏలూరు జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని ఎంపీడీవోలు, హౌసింగ్, ఆర్ బ్ల్యూఎస్ ,పంచాయతీ రాజ్ శాఖలకు చెందిన వివిధ స్థాయి అధికారులు పాల్గొన్నారు..





## రావులపాలెంలో ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన శాసనసభ్యుడు చిర్ల

రావులపాలెం ప్రజా పాలన ప్రతినిధి: రావులపాలెం గ్రామంలో బుధవారం అర్హులైన 212 మంది లబ్ధిదారులకు ఇళ్ళ స్థలాల పట్టాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు మరియు పి యు సి చైర్మన్ చిర్ల దిగి రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలందరికీ ఇల్లు పథకంలో భాగంగా గతంలో 509 మందికి ఇళ్ల పట్టాలు అందచేయడం జరిగింది అని ఈరోజు మిగిలిన 963 ఇళ్ల స్థలాల పట్టాలకు గాను 212 మందికి ఇళ్ల పట్టాలు అందచేయడం జరిగింది అని మిగిలిన అర్హులకు కూడా త్వరలోనే ఇళ్ళ పట్టాలు అందచేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు .ఇంకా ఎవరైనా అర్హులు ఉన్నట్లయితే 90 రోజుల కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న యెడల పరిశీలించి ఇళ్ల స్థలాలు అందచేయడం జరుగుతుంది అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 4000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



కొత్తపేట ప్రజా పాలన ప్రతినిధి సర్కిల్ పరిధి లో బుధవారం స్పెషల్ ఎన్ఫోర్సుమెంటు బ్యూరో, కొత్తపేట స్టేషన్ సిబ్బంది, దాడులు జరపగా ఆత్రేయపురం మండలం రాజవరం మరియు బొబ్బర్లంక గ్రామాల లోని గోదావరి లంకల్లో 4000 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు మరియు 20 లీటర్ల నాటు సారా స్వాధీనపరచుకుని, సారా అమ్మకాలు చేస్తున్న వాడపాలెం గ్రామానికి చెందిన సలాది సూరిబాబు, సింగిరెడ్డి హరిబాబు, యెర్రంశెట్టి నూకరాజు అను ముగ్గురు వ్యక్తులని, అరెస్ట్ చేసినట్లు సి.ఐ . మద్దాల శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో ఎస్.ఐ. అడబాల సతీష్, వాడపాలెం గ్రామ మహిళా పోలీసులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహనిర్మాణ పథకంపై అవగాహన



జగ్గయ్యపేటఆగష్టు4ప్రజాపాలన:మల్కాపురం గ్రా మములో వైయస్సార్ గృహనిర్మాణ పథకం క్రింద ఇండ్ల నిర్మాణమునకు ఆసక్తిని కనబరచిన లభిదా రులకు గృహ నిర్మాణ సమయమున ప్రభుత్వం కలి పించే మౌలిక సదుపాయములు మంజూరు చేసే ఆర్థి క మరియు యితరత్రా సహాయముగురించి లబ్ధిదా రులకు విస్తరిస్తున్న తహసిల్దార్ రామకృష్ణ ఎంపీడీఓ జయచంద్రగాంధీ హౌసింగ్ ఏఈ తదితరులు.తదు పరి వారు గ్రామములో నిర్మాణములో ఉన్న గ్రామ సచివాలయం,రైతు భరోసా కేంద్రం, లను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయవలసినదిగా స్థానిక సిబ్బం దికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్ర టరీ,గ్రామ రెవిన్యూ అధికారి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ పరీక్షలు రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించినందుకు వైయస్ జగన్ కి అభినందనలు తెలియ జేసిన సచివాలయ సిబ్బంది




పెనుగంచిప్రోలుఆగష్టు4(ప్రజాపాలన)పెనుగంచిప్రోలు గ్రామంలోని సిబిఎస్ పరీక్షలు రద్దు చేస్తున్నట్లు ప్ర భుత్వం ప్రకటించిన నేపథ్యంలో గ్రామ వార్డు సచి వా లయ ఉద్యోగుల సమాఖ్య (138/2020) రాష్ట్ర క మిటీ పిలుపు మేరకు పెనుగంచిప్రోలు మండల అధ్య క్షులు లహెూరీ చైతన్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ సా మినేని ఉదయభానుకి ధన్యవాదాలు తెలియజేసిన పెనుగంచిప్రోలు మండల సచివాలయ ఉద్యోగులు.

## తక్కెళ్లపాడు గ్రామంలో పర్యటించిన టీడీపి జాతీయ కోశాధికారి మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



జగ్గయ్యపేట ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: జగ్గయ్యపేట మం డలం తక్కెళ్ళపాడు గ్రామంలో గత వారం రోజుల నుండి గ్రామంలోని ప్రజలు జ్వరాలతో రక్త కణాలు పడిపోయి చాలామంది తీవ్ర అనారోగ్యం పాలై నలు గురు మరణించారు విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ కోశాధికారి %ద% మాజీ ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) తక్కెళ్ళపాడు గ్రామంలో పర్య టించారు,ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ గ్రామంలో గత వారం రోజుల నుండి ప్రజలు జ్వరా లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఇక్కడ వైద్య సిబ్బంది కూడా ఉన్నారు మేము వైద్య శాఖను కోరేదొ కటే డి.ఎం.హెచ్.వో గారు ప్రత్యేకంగా ఒక వైద్య బృం దాన్ని తక్కెళ్ళపాడు గ్రామానికి పంపించి ఇక్కడ ప్రబ లుతున్న జ్వరాలకు కారణం ఏమిటి సీజనల్ జ్వరా లా లేక డెంగ్యూ ఫీవర్స్ అనేది చూసి వైద్యం అందిం చాలని కోరుతున్నాం గ్రామంలో పేషెంట్లకు ఏమైనా అ వసరం ఉన్నట్లయితే మందులు, అంగన్వాడి సెంటర్ లో పేషెంట్లకు బెడ్లను వారికి కావలసినటువంటి సదు పాయాలను గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీనివాస రావు గారు అందజేస్తారు. గ్రామంలోని ప్రజలు చాలా మంది పేదలున్నారు వారు ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకోవడానికి చాలా కష్టంగా ఉంటుంది కావు న ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రభుత్వ వైద్యుల ద్వారా నే సరైన వైద్యం అందించి ప్రజల ప్రాణాలను కాపా డా లని భవిష్యత్తులో జ్వరాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని తాతయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చే శారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి శ్రీని వాసరావు, ఆదిమల్ల వెంకన్న పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి చెంపపెట్టు,న్యాయమే గెలిచింది: ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు



గన్నవరం,ఆగస్టు4(ప్రజాపాలన ప్రతినిధి) : హైకోర్టులో వైసీపీ ప్రభుత్వానికి మరోసారి ఎదురుదెబ్బ తగిలిందని, అక్రమంగా అరెస్టు చేసిన మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావుకు న్యాయస్థానంలో బెయిల్ లభించడమే ఇందుకు నిదర్శనమని ఆ పార్టీ గన్నవరం నియోజకవర్గం ఇన్చార్జి, ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు తెలిపారు. న్యాయం ఇంకా బతికే ఉందని హైకోర్టు స్పష్టం చేసిందని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండపల్లి రిజర్వు ఫారెస్టులో అక్రమ మైనింగ్ను పరిశీలించేందుకు వెళ్లిన దేవినేని ఉమాపై వైసీపీ కార్యకర్తలు దాడికి పాల్పడితే కేసు నమోదు చేయాల్సిన పోలీసులు, తిరిగి ఉమాపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు పెట్టి అరెస్టు చేశారన్నారు. దీనిపై దేవినేని ఉమా హైకోర్టులో బెయిల్ పిటిషన్ను దాఖలు చేయగా, బెయిల్ మంజూరు చేస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఉమాకు బెయిల్ మంజూరు కావడంపై అర్జునుడు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ నేతలు, కార్యకర్తలను బెదిరింపులకు గురి చేసినా, అక్రమ కేసులు బనాయించినా ఏమాత్రం భయపడే ప్రసక్తేలేదని, రెట్టించిన ఉత్సాహంతో ప్రభుత్వ అక్రమాలపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే ఎంతో మందిని అరెస్టు చేసి ప్రభుత్వం జైలుకు పంపించిందని, అయితే న్యాయస్థానంలో మాత్రం ధర్మమే గెలిచిందన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమా విషయంలోనూ అదే పునరావృతమైందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్, పోలీసులు శతవిధాలుగా ప్రయత్నించినా టీడీపీ నేతలు, కార్యకర్తలను ఏమీ చేయలేరని, ప్రభుత్వ తప్పిదాలపై ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తామని అర్జునుడు వివరించారు.

## ఘనంగా ఎస్ కె సుభాని జన్మదిన వేడుకలు



పొన్నూరు, ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి: స్థానిక ఐదవ వార్డు కు చెందిన వైయస్సార్ మైనార్టీ యువ నాయకుడు ఎస్ కె. సుభాని జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఎస్కె సుభాని జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక కసుకర్రు రోడ్డు అమ్మ సేవ నిలయంలో వృద్ధులకు భోజనం ప్యాకెట్లు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఎస్ కె సుభాని జన్మదిన వేడుకల సందర్భంగా పట్టణం వైయస్సార్ పార్టీ నాయకులు, యువకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## తల్లి పాలను మించిన ఔషధం లేదు: ఇందిర




వేటపాలెం, ఆగష్టు4 (ప్రజాపాలన ప్రతినిధి): తల్లి పాలను మించిన ఔషధం లేదని అంగన్వాడి సూపర్ వైజర్ ఎ ఇందిరా అన్నారు. బుధవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా నాయునిపల్లి సెక్టార్ 1లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. ఆగష్టు 1 నుంచి 7 వరకు జరిగే తల్లిపాల వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వారికి ఎదుగుదలతో పాటు రోగనిరోధక శక్తి పెరిగి, తల్లికి సైతం ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందన్నారు. గర్భవతులకు, బాలింతలకు, పిల్లల తల్లులకు, ముర్రుపాలు తల్లి పాల యొక్క ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు జి అన్నపూర్ణ, డి బుల్లెమ్మ, కె నాగేశ్వరి, ఆయాలు ఎం అనంతలక్ష్మీ, జి లక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బుడమేరులో గుర్రపుడెక్క తొలగించండి

**– రైతు స్పందనలో ఈలప్రోలు రైతుల విజ్ఞప్తి**




ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : బుడమేరు కాల్వలో గుర్రపుడెక్క తొలగించకపోవడం వల్ల ఈలప్రోలులో వరి నార్లకు నష్టం జరిగిందని, వెంటనే సమస్యను పరిష్కరించాలని ఆ గ్రామ రైతులు కోరారు. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం రైతు స్పందన కార్యక్రమం నిర్వహించారు. కేతనకొండ, కొటికలపూడి, దాములూరు, ఈలప్రోలు రైతులు హాజరై సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు పొందే విధానంపై అవగాహన కల్పించాలని, సోలార్ సిస్టమ్ ద్వారా బైబాక్ విధానంలో విద్యుత్ వినియోగానికి మీటర్లు ఏర్పాటు చేయాలని కోరారు. గత రబీ సీజన్ లో వరి కోతలకు అధిక మొత్తంలో చెల్లించామని, హార్వెస్టర్లను కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా అందుబాటులోకి తెచ్చి రైతుకు సాగు ఖర్చు తగ్గించే సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సూర్యారావు, పశు వైద్యాధికారి జి.వెంకట దీక్షిత్, ఉద్యానవన శాఖ అధికారి ఎస్.అహ్మద్, వ్యవసాయాధికారి డి.శైలజ, ఎలక్ట్రికల్ ఇంజనీర్ వై.వి.కృష్ణారావు, మార్కెటింగ్ సూపర్ వైజర్ డి.కాశీష్ తదితరులు పాల్గొన్నారు.

## దేవినేని ఉమామహేశ్వర రావుకి బెయిల్ రావడంపై ఆనందం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య




నందిగామ ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావుకి బెయిల్ రావడంపై మాజీ ఎ మ్మెల్యే తంగిరాల సౌమ్యఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అమెమాట్లాడుతూగత మూడు రోజుల నుంచి నాలుగు మండలాలల్లో దీక్షలు చేపట్టాంఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి టీడీపీ నాయకులను జైలుకు పంపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారుఫ్యాక్షనిస్ట్ పాలనను తీసుకొచ్చారనిమండిపడ్డారు.పులివెందుల పంచాయతీ తీసుకువచ్చి రాష్ట్రమంతా అలజడి సృష్టిస్తున్నారు.రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర పో షించ కుండా చేస్తున్నారు.దేవినేని ఉమాని మెదటి నుంచి కూడా టార్గెట్ పెట్టుకున్నారన్నారు.మైలవరం లో జరిగిన ఘటన ముందస్తుగా వైసీపీ చేసిందేనన్నా రుఈ ప్రభుత్వం ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చే పరిస్థి తి లేక ప్రభుత్వానికి అప్పు పుట్టక మద్యం మీద సూ రి టీ పెట్టుకున్నారు.బీహార్ కంటే మన రాష్ట్రం నీచ స్థితిలో ఉన్నామనిఎద్దేవచేసారు.

## వైఎస్సార్ భీమా తక్షణ సాయం అందచేత



వేటపాలెం, ఆగష్టు4 (ప్రజాపాలన ప్రతినిధి): ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన యాసం రామచంద్రరావు కుటుంబానికి మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10,000/- బుధవారం కొత్తపేట పంచాయతీ ఈఓఆర్డి గౌస్ మొహినుద్దిన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైస్సార్ భీమా పేదల పాలిట వరమన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం చేయడం జరిగిందని మిగిలిన ఫార్మాలిటీస్ పూర్తిచేసిన తరువాత మిగిలిన సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ పూరిని నంచార్ రెడ్డి, వాలంటీర్ ముబీన పాల్గొన్నారు.

### డ్వాక్రా గ్రూపుల ఆర్.పి.ల, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత కరణం వెంకటేష్



చీరాల(ఒంగోలు) ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: : మంత్రి బాలినేని, తనతండ్రి ఎమ్మెల్యే.బలరాంల సహకారంతో, మున్సిపాలిటీ పరిధిలో డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన ఆర్.పి ల సమస్యలపరిష్కారానికి, తనవంతు కృషి చేస్తానని, వైసిపి యువనేత కరణం వెంకటేష్‌బాబు స్పష్టం చేశారు. మున్సిపాలిటీ పరిధిలో డ్వాక్రా గ్రూపులకు సంబంధించిన ఆర్.పి.లు, వారి సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత కరణం వెంకటేష్ బాబుని కలిసి వినతిపత్రం ఇచ్చారు. తొలుత ఆర్.పి.లు, వెంకటేష్ ను, మర్యాదపూర్వకంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటేష్‌బాబు మాట్లాడుతూ, సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి ద్వారా, ముఖ్యమంత్రి జగన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనాయకులు కౌన్సిలర్ మించాల సాంబశివరావు, కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, మామిడాల రాములు, కంపా అరుణ్, బత్తుల.అనిల్, యానాదిరావు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ వార్డుల ఇన్చార్జ్‌లు , వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ అనంతపురం ఎలైట్ ఆధ్వర్యంలో అన్నదానం



అనంతపురం, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక లయన్స్ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో ఈ రోజు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు రైల్వే స్టేషన్ సమీపంలో దాదాపు రెండు వందల మంది పేదలకు అన్నదానం చేసినట్లు క్లబ్ చార్టర్‌ప్రెసిడెంట్ లయన్ తాడికొండ సత్యనారాయణ తెలిపారు. పేదల క్షుద్బాధ తీర్చడం అలాగే నిరుపేదల కనీస అవసరాలు సౌకర్యానికి క్లబ్ కృషి చేస్తుందని కార్యదర్శి వైష్ణవ శ్రీనాథ్ తెలిపారు. చిరు వ్యాపారస్తులకు గొడుగులు, అలాగే



కుట్టు, అల్లికలు నేర్పించికుట్టుమిషిన్లవితరణ కార్యక్రమం వచ్చే నెల చేపట్టనున్నట్లు కోశాధికారి బాయినేనినాగేంద్ర ప్రసాద్ తెలిపారు. కొత్త క్లబ్ అయినా విన్నూత్న కార్యక్రమాలలో ముందుండడం, క్లబ్ సభ్యుల సేవ తత్పరత, ఆపద సమయాలలో సంఘటితంగా ఎదుర్కుంటూ మంచి సమాజాన్ని నిర్మిస్తున్నందుకు లయన్ డా విరూపాక్ష రెడ్డి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డా సురేష్ బాబు, శ్రీ పృథ్వి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనచోదకులు ప్రామాణికత కలిగిన హెల్మెట్‌లను ధరించాలి - ఒంగోలు రూరల్ సిఐ ఆర్.రాంబాబు

**– హెల్మెట్ ప్రాణాలకు రక్ష అని, ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన**



ఒంగోలు,ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు (బి.ఐ.యస్) బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ మార్క్ ఉన్న హెల్మెట్ లు మాత్రమే ధరించాలని, ఒంగోలు రూరల్ సిఐ ఆర్.రాంబాబు వాహనచోదకులకు అవగాహన కల్పించారు.ప్రకాశం జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాలమేరకు, ఒంగోలురూరల్ సర్కిల్ పరిధిలోని మద్దిపాడు ఎన్.హెచ్ -16 పై, సంతనూతలపాడు ఎస్.హెచ్ - 39 పై, చీమకుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది విస్తృతంగా ప్రామాణికత కలిగిన హెల్మెట్ ధారణ గురించి హెల్మెట్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఒంగోలురూరల్ సిఐ ఆర్.రాంబాబు మాట్లాడుతూ, ప్రజలు వాహనాలు నడిపేసమయంలో, వారి భద్రత దృష్ట్యా తప్పనిసరిగా ప్రామాణికత కలిగిన, హెల్మెట్‌లను ధరించాలని సూచించారు. హెల్మెట్ ప్రాణాలకు రక్ష అని, జిల్లాలో సంభవించే రోడ్డు ప్రమాదాలలో, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవటం వలన, ఎక్కువగా మరణాలకు గురి అవుతున్నారని, హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తే సురక్షితమని, ప్రమాదాలు జరిగేటప్పుడు హెల్మెట్ అనేది ఒక రక్షణ కవచంలాగా కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసేటప్పుడు బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని ప్రజలకు సూచించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం మీ జీవితానికి ప్రమాదకరమని, హెల్మెట్ ధరించడం వలన కలిగే లాభాలు మరియు ధరించకపోవడం వలన జరిగే అనర్థాలు గురించి ద్విచక్ర వాహన దారులకు అవగాహన కల్పించడం జరిగింది.వాహనదారుల నిర్లక్ష్యం మీ పిల్లలు, మీ కుటుంబ సభ్యులు పాలిట శాపంగా మారకుండా చూసుకోవాలని , జిల్లాలో హెల్మెట్ ధరించని వాహనదారులపై కేసులు నమోదు చేసి, వారిపై ఈ చలానా విధించటం జరుగుతుందని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మద్దిపాడు ఎస్సై వై.నాగరాజు, సంతనూతలపాడు ఎస్సై డి .రాజారావు, చీమకుర్తి పి .నాగశివారెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి పాలు అందజేస్తేనే, బిడ్డకు వ్యాధినిరోధకశక్తి - పర్యవేక్షకురాలు పి.విజయలక్ష్మి



చీరాల(ఒంగోలు) ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: : పుట్టిన ప్రతి బిడ్డకు తల్లి పాలు అందజేస్తే, వ్యాధులు రాకుండా నిరోధించే శక్తి, ఆ బిడ్డకు తల్లి పాలు తీసుకోవడం వల్ల ఉంటుందని, పర్యవేక్షకురాలు పి.విజయలక్ష్మి అన్నారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, చీరాల మండలం వాడరేవు అంగన్వాడీ కేంద్రంలో, ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఆమె పాల్గొని బాలింతలకు,పలు సలహాలు సూచనలు అందజేశారు. బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందజేస్తే, పరిపూర్ణమైన ఆరోగ్యంతో ఎదుగుతారని వివరించారు. ముర్రు పాలలో సంపూర్ణ పోషక విలువలు ఉంటాయని చెప్పారు. తల్లి, బిడ్డ క్షేమంగా, ఆరోగ్యంగా ఉండేందుకు క్రమం తప్పకుండా, అంగన్ వాడి కేంద్రాలలో అందజేసే పోషకాహారం తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త విజయఝాన్సీ రాణి, గర్భవతులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## 6న, యుటిఎఫ్ ఆధ్వర్యంలో, మున్సిపల్ ఉపాధ్యాయుల ధర్నా



చీరాల(ఒంగోలు) ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి , యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా , అన్ని మున్సిపల్ కార్యాలయాల ఎదుట, ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, చేపట్టబోతున్న ధర్నా కరపత్రాలను, జిల్లా కార్యదర్శి షేక్ జానీబాషా ఆవిష్కరించారు. మున్సిపల్ ఉపాధ్యాయులకు,ఉద్యోగులకు పిఎఫ్ ఎకౌంట్ ప్రారంభించాలని,పదోన్నతులు చేపట్టాలని, అప్గ్రేడ్ చేసిన పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేసి పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, విద్యార్థి ఉపాధ్యాయుల నిష్పత్తికి అనుగుణంగా అన్ని పురపాలక పాఠశాల లో పోస్టులు మంజూరు చేయాలని బదిలీలు చేపట్టాలని మొదలైన ప్రధాన డిమాండ్లతో 6వ తేదీ ధర్నాలో ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.అనంతరం సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు, పట్టణశాఖ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి చేపట్టిన బైక్ ర్యాలీని, యుటిఎఫ్ జెండా ఊపి ప్రారంభించారు. చీరాల



పట్టణంలోని పురపాలక మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేపట్టారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ,పాఠశాలల అభివృద్ధి కోసం, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న




యుటిఎఫ్ నకు ఉపాధ్యాయులందరూ, స్వచ్ఛందంగా సభ్యత్వం స్వీకరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు షేక్ జానీబాషా, జి.సూరిబాబు ,జిల్లా ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కుర్రా రామారావు ,పట్టణశాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు యన్.రాజేష్ ,ఎస్.వి.సుబ్బారెడ్డి, సహాధ్యక్షుడు సయ్యద్ జానీ భాష, కోశాధికారి వెలుగొండ రెడ్డి, సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు, పి.సురేష్, వై గాంధీ, జె.రాంబాబు, జి. రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### 9న నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయండి:వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్

ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి: రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న పట్టణ, మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. కొండపల్లి క్రాంతి హైస్కూల్ లో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణల బిల్లు వెనక్కి తీసుకోవాలని, పండిన పంటకు కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. ఢిల్లీ సరిహద్దుల్లో గత ఎనిమిది నెలలుగా లక్షలాది మంది రైతులు ఉద్యమిస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ఫిక్సిడ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం రద్దు చేయాలని కార్మికవర్గం పోరాడుతోందన్నారు. విశాఖ ఉక్కు, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర సరకుల ధరలు తగ్గించాలని, ఉపాధి హామీకి నిధులు పెంచి అందరికీ పనులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఎం.మహేష్, జేవీవీ జిల్లా అధ్యక్షుడు వి.మురళీమోహన్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల శివ, మల్లెల సాంబశివరావు, ఇర్ల కొండలరావు, కె.వాసుదేవన్, కె.నారాయణ, పి.బాబూరావు, రామారావు, కె.బేబీ సరోజిని, ఎల్.పార్వతి, పి.నవీన తదితరులు పాల్గొన్నారు.

## పడవ బోల్తా.. బాలుడి మృతి



ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : కృష్ణా నదిలో పడవ బోల్తా పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని దాములూరులో బుధవారం జరిగింది. సేకరించిన వివరాల ప్రకారం దాములూరు గ్రామానికి చెందిన ఐదు నుంచి పది సంవత్సరాల వయస్సు గల 11 మంది పిల్లలు కృష్ణా నది ఒడ్డున ఉన్న పడవ ఎక్కి ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో పడవ పక్కకు ఒరిగి బోల్తా పడింది. అందులో ఉన్న పది మంది పిల్లలు సురక్షితంగా బయటకు రాగా నడకుదిటి షణ్ముఖ శర్వానంద్ (5) నీటిలో మునిగి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న గ్రామస్థులు వెంటనే గల్లంతైన బాలుడి కోసం వెతుకులాట ప్రారంభించారు. కొద్దిసేపటి తరువాత సంఘటన జరిగిన ప్రదేశంలోనే మృతదేహం లభ్యమైంది. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాలుడి కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. వినియోగించని పడవను అక్కడ ఉంచడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్థులు చెబుతున్నారు. వెంటనే ఆ పడవను అక్కడ నుంచి తొలగించాలని కోరుతున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించి ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారులకు తల్లి పాలే శ్రేయస్కరం



ఇబ్రహీంపట్నం,ప్రజాపాలన ప్రతినిధి : చిన్నారులకు తల్లి పాలే శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జి.రమాదేవి అన్నారు. ఈ విషయాన్ని బాలింతలు గ్రహించాలని సూచించారు. ఈలప్రోలులో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాశ్చాత్య సంస్కృతి, అందంపై వ్యామోహం వంటి కారణాలతో కొంతమంది తల్లులు తమ పిల్లలకు ఎక్కువ రోజులు పాలివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంస్కృతిని విడనాడి అప్పుడే పుట్టిన శిశువు ఆరోగ్యకరమైన పెరుగుదలకు తల్లి పాలు పట్టించాలన్నారు. ఆయుర్వేదిక్ వైద్యురాలు వి.రాణి మాట్లాడుతూ శిశువు జన్మించిన ఆరు గంటలలోపే ముర్రుపాలు తాగించాలని సూచించారు. కార్యక్రమంలో వరల్డ్ విజన్ కో - ఆర్డినేటర్ ఎస్తేరు రాణి, అంగన్ వాడీ హెల్పర్స్, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

# పవార్ పోయే.. కాంగ్రెస్ వచ్చె

మమతా బెనర్జీ తెలివిగా పావులు కదుపుతున్నారు. జాతీయ రాజకీయాల్లోకి ఆమె ప్రవేశించేసినట్లే. ముఖ్యమంత్రిగా, పార్టీ అధినేత్రిగా ఉన్న తనను పార్లమెంటరీ పార్టీ ఛైర్మన్ గా నూ నియమించేసుకున్నారు. ముచ్చటగా మూడు పదవులు. రాష్ట్రంలోనూ, దేశంలోనూ తానే చక్రం తిప్పదలచుకున్నట్లు స్పష్టంగా చెప్పేశారు. దేశంలో రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తెచ్చే పని స్వయంగా చేపట్టారు. ఇదంతా ఒక ఎత్తు అయితే శరద్ పవార్ ఆశలపై మమత నీళ్లు చల్లేశారు. మోడీకి ప్రత్యామ్నాయం లేని స్థితిలో తనను సింగిల్ లీడర్ గా విపక్షాలు ప్రాజెక్టు చేస్తాయని పవార్ ఆశపడ్డారు. మోడీకి అప్పోజిషన్ అంటే ప్రతిపక్ష నాయకులు కాదని , దేశం మొత్తంలోని పార్టీలన్నీ కలవాలని దీదీ తన మనసులోని మాట చెప్పేశారు. కట్టబోయే కూటమికి సింగిల్ లీడర్ ఉండరు. మోడీ వర్సస్ దేశం అన్న కొత్త భావనకు మమతా బెనర్జీ భాష్యం చెప్పారు. ఎలాగూ కీలక పాత్రలోకి వచ్చేశారు కాబట్టి తాను కూడా పీఎం రేసులో ఉన్నట్లే. కాంగ్రెసు అగ్రనాయకులిద్దర్నీ కలిసి తన అభిప్రాయాలను వారితో పంచుకున్నారు. తక్షణం ఢిల్లీని శాసించాలని అనుకోవడం లేదు. కానీ అందర్నీ కలుపుకుని పోవడం ద్వారా తన నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవాలనే ఎత్తుగడ కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు అంతా కలిసి రాకపోయినా ప్రయత్నాలు కొనసాగించాలని సోనియా, మమతా బెనర్జీ నిర్ణయించినట్లు సమాచారం. దేశంలో మోడీకి వ్యతిరేకత పెరుగుతోంది. అయినప్పటికీ ప్రాంతీయ పార్టీలు ఒక కూటమిగా ముందుకు వచ్చేందుకు సాహసించే స్థితిలో లేవు. 2023 నాటికి స్పష్టత రావచ్చు. ఎన్నికలకు ఏడాది, ఆరునెలల ముందు పార్టీల పునస్సమీకరణకు ఛాన్సులు ఉంటాయి. ఆ దిశలో ఇప్పట్నుంచే సంబంధాలను పటిష్టం చేసుకోవాలని కాంగ్రెసు, తృణమూల్ భావిస్తున్నట్లు చెబుతున్నారు. మాయావతి, కేసీఆర్ వంటి వారితో సంప్రదించే బాధ్యతను మమతా బెనర్జీ తనపైనే వేసుకున్నట్లు సమాచారం. 2022లో అయిదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత అనేక ప్రాంతీయ పార్టీలు కూటమికి అనుకూలంగా కలిసి వస్తాయని అంచనా వేస్తున్నారు. అందుకే విపక్షాల మధ్య విభేదాలు రాకుండా ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న చోట్ల ఆయా రాష్ట్రాల డిమాండ్లకు జాతీయ స్థాయి మద్దతును ఇవ్వాలని కాంగ్రెసుకు దీదీ సూచించినట్లు తెలుస్తోంది. నేల విడిచి సాము చేస్తే మొదటికే మోసం వచ్చే ప్రమాదం ఉంటుంది. గతంలో అరవింద్ కేజ్రీవాల్ ఆప్ ను దేశవ్యాప్తంగా విస్తరించాలని ఉవ్విళ్లూరి ఢిల్లీలో పట్టు పోగొట్టుకున్నారు. మళ్లీ తన ప్రాధాన్యాలను సవరించుకున్న తర్వాతనే దేశ రాజధానిలో హవా చాటగలిగారు. అందుకే దేశం మొత్తం పై రాజకీయంగా ప్రభావం చూపగల కాంగ్రెసు పార్టీనే ప్రస్తుతానికి విపక్ష రాజకీయాలకు కెప్టెన్ పాత్ర పోషించాల్సిందిగా మమతా బెనర్జీ కోరినట్లు రాజకీయ వర్గాల సమాచారం. అయితే ఇందుకు అవసరమైన సందర్భాల్లో కొంత త్యాగం చేయాల్సి ఉంటుంది. కేరళ, తెలంగాణ వంటి చోట్ల కాంగ్రెసు పార్టీకి స్థానికంగా ఉన్న అధికార పక్షాలతో ఇబ్బందులున్నాయి. వాటికి పరిష్కారం కూడా లేదు. మిగిలిన అన్ని రాష్ట్రాల్లో ముఖాముఖి పోటీ వాతావరణం ఉంది. అక్కడ బీజేపీ వ్యతిరేక శక్తులకు కాంగ్రెసు ప్రత్యక్షంగా కానీ పరోక్షంగా కానీ మద్దతు ఇవ్వాలనేది ఆలోచన. ఇదే అంశాన్ని గతంలో రాహుల్ గాంధీకి ప్రశాంత్ కిశోర్ సైతం సూచించారు. మమతా బెనర్జీ ఫార్ములా కూడా అదే. దీనివల్ల కొన్ని చోట్ల కాంగ్రె?సు పార్టీ నష్టపోయినా బలమైన జాతీయ ప్రత్యామ్నాయానికి ఆస్కారం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఒక కూటమిగా జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయం ఆవిష్కరించాలనుకుంటున్న పార్టీలన్నీ ఏదో ఒక సందర్భంలో కలిసి పని చేశాయి. పదేళ్ల పాటు కేంద్రంలో కాంగ్రెసు అధికారంలో ఉండటానికి ఉపయోగపడ్డాయి. ఆ తర్వాత వాటి మధ్య ఏర్పడిన విభేదాలు, ఆధిపత్య ధోరణుల కారణంగా విడిపోయాయి. మమతా బెనర్జీ యువజన కాంగ్రెసు నాయకురాలిగా తన పోరాటాన్ని ఆ పార్టీ నుంచే ప్రారంభించారు. యూపీఏలోనూ మంత్రిగా పనిచేశారు. వామపక్షాలు యూపీఏ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చాయి. అమెరికాతో న్యూక్లియర్ ఒప్పందంతో బయటికి వచ్చేశాయి. సమాజ్ వాదీ పార్టీ కాంగ్రెసుతో కలిసి ఉత్తరప్రదేశ్ లో బీజేపీపై పోటీ చేసింది. టీఆర్ఎస్ సైతం యూపీఏ ప్రభుత్వంలో భాగస్వామ్యం వహించింది. అందువల్ల కూటమి కట్టడం అసాధ్యమేమీ కాదు. కానీ కొన్ని సర్దుబాట్లకు, దిద్దుబాట్లకు సిద్ధమవ్వాలి. అప్పుడే కూటమి ప్రయత్నాలు పలిస్తాయి.

# మూడు దశాబ్దాల నయా ఉదారవాద విధానాలు

బాగా వృద్ధిరేటు ఉన్న కాలంలో సైతం నయా ఉదారవాద విధానాలు శ్రామిక ప్రజలను పీల్చి పిప్పి చేశాయి. ఇప్పుడు వృద్ధిరేటు తగ్గి, సంక్షోభం ముదిరిన కాలంలో మరింతగా ప్రజల మూలుగులను పీల్చివేయడమే గాక, భారత రాజ్యాంగానికి పునాదిరాళ్ళుగా ఉన్న ప్రజాస్వామ్యం, లౌకిక విధానం, సామాజిక న్యాయం వంటి మౌలిక విషయాలపైనే దాడికి పూనుకుంటున్నాయి.

భారతదేశం నయా ఉదారవాద విధానాల అమలును మొదలుపెట్టి ముప్పై సంవత్సరాలు పూర్తైంది. 1991లో ఈ విధానాల అమలు ప్రారంభం అయింది (ఐతే, కొందరు ఈ విధానాలు 1985 నుండే మొదలైనట్టు భావిస్తున్నారు). ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానాల ప్రభావం ఏవిధంగా పడిందన్న విషయం మీద వార్తా పత్రికలన్నీ తమ అంచనాలను వ్యంఖానువ్యంఖాలుగా ప్రచురిస్తున్నాయి. మన్మోహన్ సింగ్ తో సహా ఉదారవాదులందరూ మళ్ళీ తెర మీదకు వస్తున్నారు. ఈ విధానాలను అమలు చేయడంలో తమ వంతు కృషి గురించి గొప్పలు చెప్పుకుంటున్నారు. మహా అయితే, ఈ ఉదారవాద విధానాల ఫలితాలు అందరికీ ఒకే మోతాదులో పంపిణీ కాలేదని వాపోతున్నారంతే. ''ప్రతీ భారతీయుడికీ ఆరోగ్యవంతమైన, గౌరవప్రదమైన జీవితాన్ని కల్పించడం ప్రాధాన్యతగా ఉండాలి'' అని ఇటీవల మన్మోహన్ సింగ్ అన్నారు. ఐతే, అతని సారధ్యంలోనే దేశ ఆర్థిక వ్యవహారాలు నడిచిన కాలంలో ఆ విధమైన ప్రాధాన్యతను ఇవ్వడానికి ఎవరు అడ్డు వచ్చారో అది మాత్రం మనకెవరికీ అంతుపట్టదు. నయా ఉదారవాద విధానాలు భారతదేశ జిడిపి వృద్ధిరేటును గొప్పగా పెంచగలిగాయని, తద్వారా దాదాపు ప్రతీ భారతీయుడి జీవితాన్నీ ఎంతో మెరుగుపరిచాయని, నిష్ట దరిద్రం బారి నుండి అధిక సంఖ్యలో ప్రజలను బైటకు తెచ్చాయని, ఐతే, ఈ విధానాల వలన ఆదాయాల్లో, సంపదలో వ్యత్యాసాలు కొంత పెరిగిన మాట వాస్తవమేనని దాదాపు అందరూ అంగీకరిస్తున్నారు. కేవలం నయా ఉదారవాద విధానాల సమర్ధకులే కాదు, వామపక్ష వాదులలో సైతం కొందరు ఈ అభిప్రాయంతోటే ఉన్నారు. తేడా అంతా వృద్ధికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారా లేక అసమానతలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నారా అన్నదగ్గరే. ఈ అసమానతల దుష్ప్రభావం అంతరించి పోవాలంటే మళ్ళీ వృద్ధి రేటును పునరుద్ధరించాలని కూడా ఉదారవాదులు వాదిస్తున్నారు. పెట్టుబడిదారులు మరింత ఎక్కువ పెట్టుబడి పెట్టేలా వారి ''పాశవిక ప్రవృత్తి'' (యానిమల్ స్పిరిట్స్)ని ప్రేరేపించేలా నయా ఉదారవాద విధానాల అమలును కొనసాగించాలని వారంటున్నారు. తాము ప్రస్తుతం ఆ ''పాశవిక ప్రవృత్తి''ని ప్రేరేపించే దిశగానే వ్యవహరిస్తున్నామని మోడీ ప్రభుత్వం చెప్పుకుంటోంది. తాము జారీ చేసిన కార్మిక వ్యతిరేక, రైతాంగ వ్యతిరేక చట్టాలన్నీ అందుకోసమేనని మోడీ ప్రభుత్వం అంటోంది. ఆర్థిక విధానాల విశ్లేషణ విషయంలో వేరే భిన్నాభిప్రాయం లేకపోయినా, కాంగ్రెస్ పార్టీ మోడీ విధానాలలో కొన్నింటిని మాత్రం వ్యతిరేకించడం ఆసక్తిని కలిగించే విషయం. బ్రెట్టన్‌వుడ్ సంస్థలు (ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్) గతంలో ఈ నయా ఉదారవాద విధానాల విషయంలో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య ఏకాభిప్రాయం ఉన్నట్టు ప్రకటించాయి. ఇప్పుడు కూడా ఆ విధానాలను గత మూడు దశాబ్దాలుగా అమలు జరిపినందున కలిగిన ఫలితాల విషయంలో కూడా అటువంటి ఏకాభిప్రాయమే ఉన్నట్టు చెప్తున్నాయి. ఐతే, ఈ మొత్తం దృక్పథమే పూర్తిగా తప్పు. తక్కిన ఆర్థిక వ్యవస్థతో ఏమాత్రమూ సంబంధం లేకుండా విడిగా పెట్టుబడిదారీ వర్గం యొక్క రంగం ఉంటుందని ఈ దృక్పథం పరిగణిస్తుంది. తక్కిన వ్యవస్థ నుండి అంతకంతకూ ఎక్కువమంది కార్మికులను తన వైపుకు లాక్కొనడమే అది పరిసరాల మీద కలిగించే ప్రభావం అని భావిస్తుంది. ఆ విధంగా అవసరమైన మేరకు జరగడంలేదని వాపోతుంది. కాని, వాస్తవానికి పెట్టుబడిదారీ రంగంలో ఒక దగ్గర సంపద పోగుబడుతున్నందున దాని పర్యవసానాలు తక్కిన ప్రపంచం మీద బహు విధాల ప్రభావం చూపుతాయి. పెట్టుబడి తక్కిన ప్రపంచం నుండి శ్రామికులను తనవైపు లాక్కుంటుంది. చాలా పెద్ద సంఖ్యలో రిజర్వు శ్రామికులు (నిరుద్యోగులు) ఉన్న ఈ పరిస్థితుల్లో అది మంచిదే. కాని, శ్రామికులతోబాటు భూమిని, ఇతర వనరులను కూడా అది లాక్కుంటుంది. ఈ ఇతర వనరులలో ద్రవ్య వనరులు కూడా ఉంటాయి (ఉదాహరణకు, వ్యవసాయ రంగానికి ఇంతకాలమూ ఇస్తూ వచ్చిన సబ్సిడీలను కూడా పెట్టుబడిదారీ వర్గం లాక్కుంటున్నది. వాస్తవానికి వ్యవసాయ రంగంలో సాధించిన అభివృద్ధి పెట్టుబడిదారీ వ్యవస్థ నిలదొక్కుకోడానికి ఇంతకాలమూ తోడ్పడింది. కాని, పెట్టుబడిదారుల ''పాశవిక ప్రవృత్తి''ని ప్రేరేపించడానికి వ్యవసాయ సబ్సిడీలను రద్దు చేసి ఆ మొత్తాన్ని నేరుగా పెట్టుబడిదారులకే అర్పిస్తున్నారు). పైగా సాంప్రదాయ రంగాలలో ఉత్పత్తి అయ్యే సరుకుల డిమాండ్ ను కూడా పెట్టుబడిదారీవర్గం దెబ్బ తీస్తుంది. ఆ విధంగా పెట్టుబడి పోగుబడే క్రమం వలన పరిసరాల్లోని చిన్న ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది (ఈ క్రమాన్నే కొల్లగొట్టి పోగేసుకునే పెట్టుబడి - ప్రిమిటివ్ అక్యుములేషన్-అని మార్క్స్ అన్నాడు). ఈ క్రమంలో చుట్టుపక్కల నుండి కొంతమంది శ్రామికులను అది తనలోకి లాక్కుంటుంది. కాని ఆ శ్రామికుల సంఖ్య కన్నా ఎక్కువమంది చిన్న ఉత్పత్తి ఆర్థిక వ్యవస్థ దెబ్బ తిన్నందువలన తమ జీవనోపాధి కోల్పోతారు. శరవేగంగా పెట్టుబడి పోగుబడితే, అది రిజర్వు శ్రామికులనందరినీ తనలో ఇముడ్చుకోగలుగుతుందని, తద్వారా నిరుద్యోగం. పేదరికం తొలగిపోతాయని సాంప్రదాయ బూర్జువా ఆర్థికవేత్తలు వాదిస్తుంటారు (ఒక వేళ పేదరికం, నిరుద్యోగం పూర్తిగా తొలగకపోతే దానికి పరిష్కారం మరింత వేగంగా పెట్టుబడి పోగుబడేటట్టు చర్యలు తీసుకోవడమేనని వారు చెప్తారు). కాని, వారు చెప్పేదానికి పూర్తి విరుద్ధంగా, పెట్టుబడి పోగుబడినందువలన చుట్టుపక్కల ఉండే చిన్న ఉత్పత్తుల ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినిపోవడమే గాక, అదనంగా ఉద్యోగాలు లభించే శ్రామికుల సంఖ్య చాలా స్వల్పంగానే ఉంటుంది. ప్రభుత్వ గణాంకాల ప్రకారమే చూసుకున్నా, మనకు కనిపించేది ఇదే. అంతవరకూ, ప్రభుత్వ నియంత్రణలో ఆర్థిక వ్యవస్థ కొనసాగిన కాలంలో చిన్న రైతు వ్యవసాయానికి లభించిన రక్షణ అంతా నయా ఉదారవాద కాలంలో అంతరించిపోయింది. దాంతో వ్యవసాయం గిట్టుబాటు కాకుండా పోయింది. 1991 నుండి 2011 మధ్య పంటలు పండించే రైతుల సంఖ్య కోటి యాభై లక్షలు తగ్గిపోయింది. ఈ కాలంలోనే మనం మూడు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్న హృదయ విదారక సంఘటనలను చూశాం. పేదరికాన్ని అంచనా వేసే ప్రాథమికమైన కొలబద్ద తలసరి ఆహార ధాన్యాల లభ్యత. దీనిని ఆ ఆహారధాన్యాల కేలరీల విలువలో కొలుస్తారు. తలసరి 2200 కేలరీల కన్నా తక్కువ లభించేవారంతా పేదరిక స్థాయికి దిగువన ఉన్నట్టుగా పరిగణించాలన్నది ప్రభుత్వమే నిర్ణయించిన గీటురాయి. గ్రామీణ జనాభాలో తలసరి 2200 కేలరీల కన్నా తక్కువ విలువ ఉన్న ఆహారధాన్యాలు పొందినవారు 1993-94 నాటికి 58 శాతం ఉంటే 2022-12 నాటికి వారి శాతం 68 కి పెరిగింది. పట్టణ ప్రాంతాలకు 2100 కేలరీలు గీటురాయి. 1993-94లో పట్టణ ప్రాంతాల్లో 2100 కన్నా తక్కువ కేలరీల విలువ కల ఆహార ధాన్యాలను పొందినవారి శాతం 57 కాగా అది 2011-12 నాటికి 65 కు పెరిగింది. 2011 తర్వాత పరిస్థితులు మరింత ఘోరంగా దిగజారాయి. 2017-18 జాతీయ శాంపిల్ సర్వే వెల్లడించిన గణాంకాలు ఎంత గగుర్పాటును కలిగించాయంటే మోడీ ప్రభుత్వం ఆ గణాంకాలను కప్పిపెట్టడమే గాక, ఆ పద్ధతులలో ఇకముందు సర్వేలు జరపకూడదని నిర్ణయించింది. ఈ విధంగా కప్పిపుచ్చే లోపుగానే కొన్ని గణాంకాలు బైటకు పొక్కాయి. ఆ వివరాలను బట్టి 2011 నుండి 2017 మధ్య గ్రామీణ ప్రాంతాలలో తలసరి వినిమయం ఏకంగా 9 శాతం మేరకు తగ్గిపోయింది. ఎప్పుడో, పంటలు దారుణంగా దెబ్బ తిన్న కాలాల్లో తప్ప స్వతంత్ర భారత దేశంలో ఎన్నడూ ఇంత అన్యాయంగా వినిమయం తగ్గిపోయింది లేదు. వాస్తవానికి చిన్న రైతు వ్యవసాయం మీద నయా ఉదారవాద దాడి ఇంకా తీవ్రం అవుతూనే వుంది. తాజాగా జారీ చేసిన మూడు వ్యవసాయ చట్టాలూ ఆ చిన్న రైతాంగాన్ని బలిపెట్టి బడా కార్పొరేట్ల ప్రయోజనాలను నెరవేర్చే లక్ష్యంతోటే రూపొందాయి. ఈ చట్టాలు అంత దారుణంగా ఉండబట్టే దేశంలోని రైతాంగం, ముఖ్యంగా దేశ రాజధాని చుట్టుపట్ల ఉండే రైతాంగం ఆ చట్టాలను ఉపసంహరించాలని కోరుతూ భారీ సంఖ్యలో ఢిల్లీ కి తరలి వచ్చారు. నయా ఉదారవాద దృక్పథంలోని రెండో పొరపాటు గురించి చూద్దాం. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడం అనేది ఎవరూ అంచనా కట్టలేని ''పాశవిక ప్రవృత్తి'' మీద ఆధారపడి వుంటుందనుకోవడం పొరపాటు. స్పష్టంగా అంచనా వేయగలిగిన అంశాల పైనే ఆధారపడి ఆ పెట్టుబడులు ఉంటాయి. మార్కెట్లు రానున్న కాలంలో ఏ మేరకు వృద్ధి చెందనున్నాయన్న విషయాన్ని అంచనా వేసుకుని పెట్టుబడులు పెట్టడానికి ప్లాను చేసుకుంటారు. ఆ అంచనాలను వేసే సందర్భంగా ఆశావహ దృక్పథంతో ఉంటారా లేక నిరాశావహులై ఉంటారా అన్న విషయంలో మాత్రమే ''పాశవిక ప్రవృత్తి'' అన్నది వర్తిస్తుంది. అంతే కాని మార్కెట్ లో పెరుగుదల కనపడకపోయినా పెట్టుబడులు పెట్టడానికి ఏ పెట్టుబడిదారుడూ ముందుకు రాడు. అతగాడికి ఎంత పెద్ద మొత్తంలో సబ్సిడీలు ఇచ్చినా సరే ముందుకు రాడు. ఇప్పుడు భారతదేశంతో సహా ప్రపంచమంతటా నయా ఉదారవాద విధానాలు ఆదాయాల్లో అసమానతలను తీవ్రంగా పెంచివేశాయి. మన దేశంలోని జాతీయ ఆదాయంలో అత్యంత సంపన్నుల వాటా (వారు జనాభాలో ఒక్క శాతం మాత్రమే) 6 శాతంగా 1982 నాటికి ఉండేది కాస్తా 2013-14 వచ్చేసరికి 22 శాతానికి అమాంతం పెరిగిపోయింది (పికెటీ మరియు చాన్సెల్ వేసిన అంచనాలు). ఇది గత శతాబ్దం లోకెల్లా అత్యంత అధికమైన పెరుగుదల. దేశ జనాభాలో ఎక్కువ వినిమయం చేసేది శ్రామిక ప్రజలు. అతి స్వల్పంగా వినిమయం చేసే సంపన్నుల వైపుకు సంపద తరలి పోయింది. అందువలన శ్రామిక ప్రజల వినిమయం మొత్తం మీద తగ్గిపోతున్నది. అంటే మొత్తం మీద డిమాండ్ పడిపోతున్నది. అందువలన పెట్టుబడి పెట్టడం తగ్గిపోతున్నది. దానివలన వృద్ధి రేటు తగ్గిపోతోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడదారీ ప్రపంచంలో అమలులో ఉన్న నయా ఉదారవాదం ఆర్థిక మాంద్యం అనే జబ్బుతో బాధ పడుతోంది. ఈ జబ్బును నెమ్మదిం పజేయడానికి అప్పుడప్పుడు ఏర్పడే ''బుడగలు'' కొంత తోడ్పడుతున్నాయి.



# స్కూళ్లు నడిచేదెట్లా...?

కడప, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి:నూతన విద్యావిధానంపై ఉపాధ్యాయ సంఘాలతోనూ, తల్లితండ్రులతోనూ చర్చిస్తాం. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన మాట ఇది! ఆచరణలో జరుగుతున్నది మాత్రం వేరు. చర్చలు, అభిప్రాయ సేకరణలు ఏవీ లేకుండా ప్రాథమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులన హైస్కూళ్లకు తరలించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. ఆగస్టు 16లోగా ఈ ప్రక్రియ పూర్తికావాలంటూ డెడ్‌లైన్ కూడా విధించింది. దీంతో ఎక్కడికక్కడ ఉన్నతాధికారుల నుండి హెడ్‌మాస్టర్లపై ఒత్తిడి ప్రారంభమైంది. ఇటీవల జరిగిన సమీక్షలో 250 మీటర్ల పరిధిలోపు ఉన్న హైస్కూళ్లకే తరలిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే. ఇప్పుడూ దానిని కూడా పట్టించుకోవద్దని హెడ్‌మాస్టర్లపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. 'ముందు తరలించేయండి.. మిగిలినవనీ తరువాత చూద్దాం' అని ఆదేశిస్తున్నారని తెలిసింది. హెడ్‌మాస్టర్లతో కొన్ని జిల్లాల్లో సమావేశాలు జరిపి ఆదేశాలు ఇస్తుంటే మరికొన్ని చోట్ల అటువంటి సమావేశాలేమి లేకుండానే ఫోన్ల ద్వారా ఆదేశాలు ఇస్తున్నారు.కడపలో ఇలా....కడప జిల్లా రైల్వే కొడూరు మండలంలో ఓబనపల్లి, ఓబనపల్లి(ఎడబ్ల్యు)లో రెండు ప్రాథమిక పాఠశాలలు బయ్యన్నపల్లి ఉన్నత పాఠశాలకు 400 మీటర్ల దూరంలో ఉన్నాయి. తరగతులు తరలించొద్దని స్థానిక ఎమ్మెల్యేను ఆ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు కోరగా ఆయన డిఇఓతో మాట్లాడుతానన్నారు. 250 మీటర్ల కంటే దూరం ఉన్న పాఠశాలల తరలింపుపై ఎంఇవోల ద్వారా అభ్యంతరాలు చెప్పాలని జిల్లా అధికారులు ఉపాధ్యాయులకు చెబుతున్నారు. కాని, పైస్థాయి అధికారుల భయంతో ఎంఇవోలు వాటిని సరిగా నమోదు చేయడంలేదు.గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలోని ఒక ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలకు సుమారు 900 మీటర్ల దూరంలో ఉంది. అయినా అధికారులు దీనిని మ్యాపింగ్ లిస్ట్‌లో పెట్టారు. ఉపాధ్యాయులు అభ్యంతరం తెలుపగా వచ్చే విద్యాసంవత్సరం 500 మీటర్ల పైబడిన పాఠశాలల్లో కూడా తరగతుల తరలింపు ఉంటుందని, కాబట్టి ఈ ఏడాదే మ్యాపింగ్ చేయాలని డిఇఓ ఆదేశించినట్లు తెలిసింది. మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. తరలించే విధానాన్ని తల్లిదండ్రుల చేత ఒప్పించాలని, వారు అభ్యంతరాలు చెప్పినా పట్టించుకోవద్దని చెబుతున్నట్టు సమాచారం. పాఠశాలలు తెరిచే రోజు ఆగస్టు 16నాటికి తరలించే ప్రక్రియ మొత్తం పూర్తికావాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇదిలా వుండగా నూతన జాతీయ విద్యావిధానం-2020 రాష్ట్రంలో అమలు చేసే అంశంపై విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఉపాధ్యాయ, పట్టభద్ర ఎమ్మెల్సీలతో సమావేశం ఏర్పాటు చేశారు.

# ప్రశ్నార్ధకంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు

కర్నూలు, ఆగష్టు 04, ప్రజాపాలన ప్రతినిధి: పట్టణాల్లో ప్రభుత్వం తరపున సామాన్యులకు వైద్యం అందించేందుకు ఏర్పాటు చేసిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (యుపిహెచ్‌సి) సిబ్బంది బతుకులు ప్రశ్నార్థకంగా మారాయి. ప్రస్తుతం పని చేస్తోన్న వారిని కొనసాగించకుండా కొత్త సిబ్బందిని నియమించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రెండు వేల మంది ఉద్యోగులు ఉపాధిని కోల్పోనున్నారు. పట్టణాల్లో ఆరోగ్య సేవలను అందించేందుకు 2,000లో పట్టణ ప్రాథమిక ఆర్యోగ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. అప్పట్లో తక్కువ సిబ్బందితో వాటిని నడిపినా నాలుగున్నరేళ్ల క్రితం వాటిని ప్రయివేటు ఏజెన్సీలకు అప్పగించి సిబ్బంది సంఖ్య పెంచారు. రాష్ట్రంలోని 13 జిల్లాలను మూడు జోన్లుగా విభజించి ఒక జోన్‌ను ధనుష్ అనే సంస్థకు, రెండు జోన్లను అపోలోకు అప్పగించారు. రాష్ట్ర వ్యాప్తంగా 331 యుపిహెచ్‌సిలను ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రంలో వైద్యుడు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక స్టాఫ్ నర్స్, ఇద్దరు ఎఎన్ఎంలు, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఒక జనరల్ అసిస్టెంట్ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేస్తున్నారు. అలా 331 యుపిహెచ్‌సిల్లో 1,986 మంది ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం వాటికి వైఎస్ఆర్ అర్బన్ క్లినిక్‌లుగా నామకరణం చేస్తూ కేంద్రాల సంఖ్య పెంచాలని నిర్ణయం తీసుకుంది. గతంలో ఉన్న కేంద్రాలతోపాటు మరో 229 కేంద్రాలను ఏర్పాటు చేస్తూ ఆ సంఖ్యను 560కు పెంచేందుకు సన్నాహాలు చేపట్టింది. అయితే, అన్ని కేంద్రాల్లోనూ కొత్త సిబ్బందిని నియమించుకునేందుకు గతేడాది నవంబర్ తొమ్మిదిన రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్యుల పోస్టుల భర్తీకి ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేసింది. మిగిలిన వైద్య సిబ్బంది నియామకానికి ఈ నెలలో నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధమైనట్లు సమాచారం. దీంతో, సుమారు రెండు వేల మంది రోడ్డునపడనున్నారు. పట్టణాల్లో ప్రభుత్వ వైద్య సేవలను అందిస్తున్న తమను తొలగించి కొత్త వారిని తీసుకోవడం పట్ల సిబ్బందిలో ఆందోళన వ్యక్తమవుతోంది.

## ఈ నెల 8న కాకినాడలో

## పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మీటింగ్

కాకినాడ ఆగస్టు 4 ప్రజా పాలన ప్రతినిధి :శ్రీ నారాయణ గౌడ్ స్టేట్ వర్కింగ్ కన్వీనర్ గారి ఆధ్వర్యంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మీటింగ్ 8-7-21 తారీకున కాకినాడలో జరుగుతుంది ..ఈ మీటింగ్ కి శివ భాగ్య రావు బహుజన , నేషనల్ కన్వీనర్ ,సీతా మహాలక్ష్మి బహుజన ఏపీ ఇంచార్జ్ ,ఉండవల్లి శ్రీనివాస్ అంబేద్కర్ టీవీ ఛానల్ ఓనర్ తదితరులు హాజరవుతారు. ఆదివారం విశాఖ నుంచి కాకినాడ వెళ్లే మార్గంలో, సోమవారం సాయంత్రం కాకినాడ నుంచి విశాఖ వెళ్లే మార్గంలో అన్ని నియోజకవర్గాల్లో PARS సభ్యులను కలుస్తూ వెళ్లడం జరుగుతుంది. జరుగుతుందని ఒక ప్రకటనలో రాము యాదవ్ కన్వీనర్ PARS విశాఖపట్నం పార్లమెంటరీ కాన్స్టెన్సీ తెలియజేశారు



# బ్రేకప్ తర్వాత కంటిన్యూగా సినిమాలు



తెలుగు లో నాని నటించిన కృష్ణగాడి వీర ప్రేమ గాథ సినిమాతో మెహ్రీన్ హీరోయిన్ గా పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే జూనియర్ తమన్నా అన్నట్లుగా పేరు దక్కించుకున్న మెహ్రీన్ ఆ తర్వాత మంచి ఆఫర్లను దక్కించుకుంది. చిన్న సినిమాల్లో నటించినా కూడా పెద్ద సక్సెస్ లు ఈ అమ్మడికి దక్కాయి. 2017 లో ఏకంగా ఆరు సినిమాల్లో నటించి మోస్ట్ బిజీ హీరోయిన్ గా నిలిచింది. ఆ తర్వాత కూడా ఈమె సినిమాలు కంటిన్యూగా చేస్తూనే వచ్చింది. గడచిన రెండేళ్లుగా కాస్త ఈమె కెరీర్ డల్ అయినట్లుగా అనిపించింది. తెలుగు లో ఆఫర్లు రావడం లేదంటూ ఆ మధ్య పుకార్లు షికార్లు చేశాయి. కాని ప్రస్తుతం ఆమెకు టాలీవుడ్ లో పలు ఆఫర్లు చేతిలో ఉన్నాయి. తెలుగు లో ప్రస్తుతం ఎఫ్ 3 మరియు మంచి రోజులు వచ్చాయి సినిమా లను చేసింది. ఆ సినిమాలు త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి.ఆ మధ్య పెళ్లికి సిద్దం అయ్యి వివాహ నిశ్చితార్థం కూడా చేసుకుంది. కాని కొన్ని కారణాల వల్ల వారి పెళ్లి క్యాన్సిల్ అయ్యింది. పెళ్లి క్యాన్సిల్ అయినప్పటి నుండి ఇప్పటి వరకు ఆమె మూడు నాలుగు సినిమాలకు ఓకే చెప్పిందనే వార్తలు వస్తున్నాయి. చిన్న సినిమాలకు మొన్నటి వరకు పెద్దగా ఆసక్తి చూపించని మెహ్రీన్ ఇప్పుడు మాత్రం వరుసగా చిన్న సినిమాల్లో నటించేందుకు గాను సిద్దం అన్నట్లుగా సైన్ చేస్తోంది. ఒక వైపు పెద్ద సినిమాల్లో నటిస్తూనే అన్ని రకాల పాత్రలు చేసేందుకు కొత్త కొత్త కథలను ఎంపిక చేస్తున్నట్లుగా ఆమె చెప్పుకొచ్చింది. పెళ్లి క్యాన్సిల్ అయిన తర్వాత ఆమె డిప్రెషన్ కు వెళ్లకుండా చాలా పద్దతిగా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటుంది. ఆమె వచ్చే ఏడాది మూడు నాలుగు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాల వల్ల మెహ్రీన్ కు పెద్ద హీరోల సినిమాల్లో కూడా ఆఫర్లు వచ్చే అవకాశం ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి మెహ్రీన్ టాలీవుడ్ లో బిజీగా ఉంది. తెలుగు లో కాకుండా ఇతర భాషల సినిమాల నుండి కూడా ఈమెకు ఆఫర్లు వస్తున్నాయట. అయితే ఈమె ప్రథమ ప్రాముఖ్యత మాత్రం తెలుగు. టాలీవుడ్ సినిమాలను చేసేందుకు ఈమె ఎక్కువ ఆసక్తి చూపిస్తోంది.

## టాలీవుడ్ లోకి కొత్తగా మరో పెద్ద నిర్మాణ సంస్థ..!




ప్రస్తుతం టాలీవుడ్ లో పెద్ద ప్రొడక్షన్ హౌసెస్ అంటే ముందుగా అందరికీ గుర్తొచ్చేవి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ – గీతా ఆర్ట్స్ – సురేష్ ప్రొడక్షన్స్ – వైజయంతీ మూవీస్ –యూవీ క్రియేషన్స్ – మైత్రీ మూవీ మేకర్స్ – అన్నపూర్ణ స్టూడియోస్ – లక్ష్మీ ప్రసన్న పిక్చర్స్ – 14 రీల్స్ – ఏకే ఎంటర్టైన్మెంట్స్ – సితార ఎంటర్టైన్మెంట్స్.. ఇలా మరికొన్ని సంస్థలు ఉన్నాయి. ఇప్పుడు వీటికి ధీటుగా నిలిచేలా టాలీవుడ్ లోకి మరో పెద్ద నిర్మాణ సంస్థ వస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో టాప్ బిజినెస్ మెన్ గా కొనసాగుతున్న ఔత్సాహిక వ్యాపారవేత్తలు.. ఇప్పుడు సినిమా మీద ప్యాషన్ తో చిత్ర నిర్మాణంలో అడుగుపెడుతున్నారు. 'భద్ర ప్రొడక్షన్స్' అనే నిర్మాణ సంస్థను ఏర్పాటు చేసి కంటెంట్ బేస్డ్ సినిమాలు మరియు విభిన్న తరహా చిత్రాలను రూపొందించాలని నిశ్చయించుకున్నారు. చిన్న మీడియం రేంజ్ సినిమాలతో పాటుగా భారీ బడ్జెట్ చిత్రాలను కూడా నిర్మించాలని సంకల్పించారు. ఈ క్రమంలో యంగ్ టాలెంట్ ని ఇండస్ట్రీకి పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో కొత్త నటీనటులకు సాంకేతిక నిపుణులకు అవకాశం కల్పించనున్నారు. ఇప్పటికే 'భద్ర ప్రొడక్షన్స్' బ్యానర్ పై కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్ లను సిద్ధం చేసిన నిర్మాతలు.. ఈ రోజు బుధవారం ప్రొడక్షన్ నెం.1 ప్రాజెక్ట్ ని అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఓ పోస్టర్ రిలీజ్ చేస్తూ ఇదొక న్యూ ఏజ్ థ్రిల్లర్ అని తెలిపారు. శ్రీనివాస్ రాజు దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. '100% లవ్' చిత్రానికి వర్క్ చేసిన వెంకట్ ప్రసాద్ ఈ మూవీకి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. గ్యారీ %దీన% ఎడిటింగ్ బాధ్యతలు స్వీకరించగా.. కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. ఇంకా పేరు ఖరారు చేయని ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఈ సినిమాకు సంబంధించిన నటీనటులు టెక్నిషియన్స్ ఇతర వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

## దేవరకొండ 'హైవే' లో మీర్జాపూర్ బూతు వాలా



రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ హీరోగా హైవే అనే కొత్త సినిమా ఇటీవలే ప్రారంభం అయిన విషయం తెల్సిందే. కేవీ గుహన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించబోతున్నాడు. ఈ సినిమా చాలా విభిన్నమైన కాన్సెప్ట్ తో కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్లుగా ఇటీవల చిత్ర యూనిట్ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ పేర్కొన్నారు. తప్పకుండా ఇది అందరు ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ సినిమా లో ఆనంద్ దేవరకొండకు జోడీగా మలయాళి ముద్దుగుమ్మ మానస రాధాకృష్ణన్ ను ఎంపిక చేశారు. తాజాగా ఈ సినిమాలో అభిషేక్ బెనర్జీ ఎంపిక అయ్యాడు. అభిషేక్ బెనర్జీ తెలుగు ప్రేక్షకులకు కొత్తవాడు. కాని ఆయన హిందీలో మంచి గుర్తింపు దక్కించుకున్నాడు. ఇప్పటి వరకు తెలుగు లో ఈయన నటించలేదు. కాని తెలుగు ప్రేక్షకులకు కాస్త అయినా మీర్జాపూర్ ద్వారా పరిచయం అయ్యాడు. ఓటీటీ వెబ్ సిరీస్ మీర్జా పూర్ లో ఈయన కీలక పాత్రలో నటించాడు. ఆ బూతుల వెబ్ సిరీస్ కు అన్ని చోట్ల కూడ మంచి స్పందన వచ్చింది. కనుక ఈయనకు నటుడిగా మంచి గుర్తింపు వచ్చింది. నటుడిగా ఉత్తరాదిన మంచి గుర్తింపు దక్కించుకున్న అభిషేక్ కు తెలుగు 'హైవే' లో ఛాన్స్ వచ్చింది. ఈ నటుడు ఆనంద్ దేవరకొండ సినిమాలో ఏ పాత్రను పోషించబోతున్నాడు అనే విషయం ఇంకా స్పష్టత రాలేదు. కాని ఈ సినిమా తర్వాత తెలుగు లో ఈయన బిజీ అవుతాడని మాత్రం యూనిట్ సభ్యులు చెబుతున్నారు. మొత్తానికి తెలుగు లోకి ఉత్తరాది నుండి మరో స్టార్ రాబోతున్నారు. గతంలో వచ్చిన పలువురు మంచి విజయాలను దక్కించుకున్నారు. కనుక ఈయన కూడా తప్పకుండా విజయాన్ని సొంతం చేసుకుంటారనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ఆనంద్ దేవరకొండ వరుసగా సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఇప్పటికే పుష్పక విమానంను చేసి విడుదలకు సిద్దం చేసిన ఈయన హైవే సినిమాను కూడా ఇదే ఏడాదిలో విడుదల చేసేలా ప్లాన్ చేస్తున్నాడు.

# 'ప్రాజెక్ట్ కే' ప్రభాస్ కాకుండా మరో ఇద్దరు హీరోలు?



తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ ల్లో ప్రాజెక్ట్ కే ఒకటి. మహానటి దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా దీపిక పదుకునే హీరోయిన్ గా అమితాబచ్చన్ కీలక పాత్రలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ఇటీవలే ప్రారంభం అయ్యింది. ఈ సినిమా టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ అంటూ వార్తలు వస్తున్నాయి. ఆదిత్య 369 మరియు జగదేక వీరుడు అతిలోక సుందరి సినిమాల కలబోతే ఈ సినిమా అన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా గురించి మీడియాలో జరుగుతున్న ప్రచారంతో సినిమాపై అంచనాలు పీక్స్ కు వెళ్తున్నాయి. తాజాగా ఈ సినిమా గురించిన మరో పుకారు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ వార్త నిజమే అయితే ఖచ్చితంగా ప్రాజెక్ట్ కే స్థాయి అమాంతం పెరగడం ఖాయం. ప్రభాస్ మాత్రమే కాకుండా ఈ సినిమాలో మరో ఇద్దరు యంగ్ స్టార్ హీరోలు కూడా కనిపించబోతున్నారు అనేది ఆ పుకార్ల సారాంశం.టాలీవుడ్ వర్గాల్లో మరియు మీడియా సర్కిల్స్ లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం ప్రాజెక్ట్ కే కథానుసారంగా అమితాబచ్చన్ కాంబోలో కీలక సన్నివేశాల్లో నటించేందుకు ఇద్దరు యంగ్ స్టార్స్ కావాల్సి ఉంది. బాలీవుడ్ మెగాస్టార్ కాంబోలో సన్నివేశాలు కనుక ఎవరో చిన్నా చితక నటులను పెట్టడం అనేది ఆయన స్థాయిని అవమానించినట్లుగ అవుతుందనే ఉద్దేశ్యంతో ఇద్దరు యంగ్ స్టార్ హీరోలను గెస్ట్ పాత్రల్లో నటింపజేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయట. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆ ఇద్దరు హీరోలు కూడా మూడు నాలుగు రోజుల పాటు షూటింగ్ లో పాల్గొనాల్సి ఉంటుందని కూడా ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ఆ పాత్రల తో సినిమా స్థాయి పెరుగుతుందని అంటున్నారు. టాలీవుడ్ లో నాగ్ అశ్విన్ కు సన్నిహితం అయిన వారు పలువురు హీరోలు ఉన్నారు. విజయ్ దేవరకొండ మరియు దుల్కర్ సల్మాన్ లను ఈ సినిమాలో నటింపజేస్తే ఎలా ఉంటుందనే టాక్ వినిపిస్తుంది. నవీన్ పొలిశెట్టిని కూడా ఈ సినిమాలో నటింపజేసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని అంటున్నారు. వీరు మాత్రమే కాకుండా ఇతర భాషల హీరోలు కూడా ఆ పాత్రల్లో కనిపించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. ఆ పాత్రల విషయంలో దర్శకుడు ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు అనేది చూడాలి. ప్రస్తుతం కీలక సన్నివేశాల చిత్రీకరణ రామోజీ ఫిల్మ్ సిటీలో చేస్తున్నారు. ప్రభాస్ ఇప్పటికే పాన్ ఇండియా స్టార్ గా గుర్తింపు దక్కించుకున్నారు. ప్రాజెక్ట్ కే వల్ల గ్లోబల్ స్టార్ గా మారడం ఖాయం అంటూ అంతా నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.

# నా నటనకు పునాది పడింది ఆ సినిమాతోనే: విజయశాంతి



1983లో విడుదలై ఘన విజయం సాధించిన సినిమా నేటి భారతం. టి. కృష్ణ దర్శకత్వం వహించిన ఇందులో విజయశాంతి, సుమన్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈతరం పిక్చర్స్ పతాకంపై పోకూరి వెంకటేశ్వరరావు నిర్మించారు. నాగభూషణం, పి.ఎల్. నారాయణ, రాజ్యలక్ష్మీ, ఎస్.వరలక్ష్మి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. కె. చక్రవర్తి సంగీతం అందించిన ఈ సినిమా విజయశాంతి కెరీర్లో ఓ గొప్ప చిత్రంగా నిలిచింది. 1985లో హిందీలో హక్వీక్వత్గా, 1985లో తమిళంలో పుతియ తీర్పుగా రిమేక్ చేయబడింది. ఈ చిత్రం గురించి విజయశాంతి మాట్లాడుతూ.." నా నటనకు పునాది పడింది నేటి భారతం సినిమాతోనే. ఈ సినిమా దర్శకులు టి. కృష్ణ గారి మైండ్ సెట్‌కి, ఆయన ఆలోచనకి విజయశాంతి కరెక్ట్‌గా సూటవుతుందనే ఆయన అభిప్రాయం. వేరే హీరోయిన్‌తో చేయాలని లేదు. ఆయన అమెరికాలో ఉన్నప్పుడు చూడటానికి వెళ్ళాను. అక్కడ తన ఫ్యామిలీతో కలిసి నన్ను ఏలియన్స్ సినిమాకి తీసుకువెళ్ళారు. ఆయన ఆరోగ్యం అంత బాగోలేకపోయినా కూడా సినిమా చూపించి అమ్మా శాంతమ్మ ఆ అమ్మాయి చూశావా ఎలా ఫైట్స్ చేస్తుందో..ఒకరోజు నువ్వు కూడా చేయాలి అన్నారు. అలా నేటి భారతం సినిమాకి అప్పుడే బీజం పడింది. ఆయన నాకు ఒక అన్నగా.. ఒక గురువుగా చాలా కేరింగ్‌గా ఉండేవారు. ఎందుకో తెలీదు ..ఈ క్యారెక్టర్ మా శాంతమ్మనే చేయగలుగుతుంది అని చాలా నమ్మకంగా చెప్పేవారు. ప్రతి ఘటన సినిమాకి కూడా డేట్స్ కుదరకపోతే అసలు ఒప్పుకోలేదు. చాలామంది పేర్లు పరిశీలించినా.. చివరికి నాతోనే చేయించారు. దేశంలో దొంగలు పడ్డారు, రేపటి పౌరులు, దేవాలయం..ఇవన్నీ మామూలు సినిమాలు కాదు. టి. కృష్ణ గారి సినిమాలంటే నటనకు స్కోప్ ఉంటాయి. జీవితంలో ఆయనని ఎప్పటికీ మర్చిపోను" అని అన్నారు.






Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com